www.prajajwalanews.com

# ప్రజాజ్వాల

తెలుగు దినపత్రిక

ఆదివారం | 20-4-2025 | సంపుటి: 14 | సంచిక: 342 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

RNI No.APTEL 2010/33408
ప్రజాజ్వాల
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును
చీఫ్ ఎడిటర్ మాదగారి సుగ్రీవుడు, 9441284503



## కాంగ్రెస్, బిఆర్ఎస్ నక్సలైట్ల వారసులు

**15 నిమిషాలు టైమిస్తే హిందువులను చంపేస్తామన్న మజ్లిస్‌ను గెలిపించేందుకు కుట్ర చేస్తారా? ప్రజాస్వామ్యంలో ఉంటూ ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉంటారా? మీ వైఖరితో హిందూ సమాజమంతా రగలిపోతోంది : కేంద్రమంత్రి బండి సంజయ్**

హైదరాబాద్: కాంగ్రెస్, బీఆర్ఎ స్ పార్టీలు నక్సలైట్ల వారసులు అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో అడుగు ముందుకే సి 15 నిమిషాలు టైమిస్తే హిందువులను చంపేస్తామన్న మజ్లిస్‌ను గెలిపించేందుకు కుట్ర చేస్తా రా? అం టూ రెచ్చిపోయారు. ప్రజాస్వామ్యంలో ఉంటూ ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉంటా రా? అని బి ఆర్ఎస్ పార్టీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ వైఖరితో హిందూ సమాజమంతా రగలిపోతోందని మండిపడ్డారు. హై దరాబాద్‌లోని బర్కత్‌పురా బిజె పి నగర కార్యాలయంలో బీజే పీ నాయకులతో కలి సి బండి సంజయ్ శనివారం భేటీ అ య్యారు. ఈ సందర్భంగా జీ హెచ్ఎంసీ స్థానిక ఎమ్మెల్సీ ఎ న్నికలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సం దర్భంగా ఆ యన మీడియాతో మాట్లాడు తూ రాముడి వారసులెవరో, రజకార్ వారసులెవరో ప్రజలకు తెలుసునని కీల క వ్యాఖ్యలు చేశారు. కార్పొరేటర్లరా విప్‌కు భ యపడి ఓటింగ్‌కు దూరమైనా, మజ్లిస్‌కు ఓటేసి నా మీ రాజకీయ భవిష్యత్తు ఖతమేనని అ న్నా రు. జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ దూరంగా ఉండాలని బీఆర్ఎస్ తీసుకున్న నిర్ణయంపైనా, ఎన్నికల్లో పోటీ చేయని

(మిగతా 2వ పేజీలో)

# అభివృద్ధికి అవరోధాలు

మూసీ ప్రక్షాళనకు అడ్డంపడుతున్న బిజెపి, బిఆర్ఎస్

ఢిల్లీ కాలుష్యంనుంచి గుణపాఠం నేర్చుకోవాలి

అభివృద్ధిలో ప్రపంచం నగరాలతోనేతెలంగాణ పోటీ

మెట్రో విస్తరణ, ట్రిపుల్ ఆర్, రేడియల్ రోడ్లు రాష్ట్రప్రగతికి కీలకం

అభివృద్ధికి అందరి సహకారం అవసరం

జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : అభివృద్ధిలో ప్ర పంచంతోనే తెలంగాణ పోటీ అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉ న్న సిఎం రేవంత్ శనివారం జపాన్ తెలుగు స మాఖ్య ఏర్పాటు చేసిన 'తెలుగు వెలుగు పం డుగ సంబరాలు' కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో తెలంగాణ అభివృ ద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు కూడా భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని రాష్ట్రం లో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని సిఎం రేవంత్ తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.తెలంగాణలో పెట్టు బడులు, పరిశ్రమలు పెరగాలి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని సిఎం అన్నారు. రాష్ట్రంలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని ఇప్పుడు పరిశ్రమలను తెచ్చుకోవాల్సిన

(మిగతా 2వ పేజీలో)





## 6 గంటల నిద్ర, 2 గంటల వ్యాయామం

### ఇదే నా ఆరోగ్య రహస్యం: అమిత్ షా

న్యూఢిల్లీ: బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తన ఆరోగ్య రహస్యాన్ని వివరించారు. సరైన ఆహారం, రోజులో ఆరు గంటల నిద్ర, రెండు గంటలపాటు వ్యాయామం అనే సూత్రాలను తు.చ. తప్పక పాటించడం వల్లే ఫిట్‌గా ఉన్నట్లు వెల్లడించారు. లివర్ డే సందర్భంగా శనివారం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్‌లో జరిగిన కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడారు. 2020 నుంచి పాటిస్తున్న ఆరోగ్య సూత్రాల వల్లే బరువు తగ్గానన్నారు. 'కంటి నిండా నిద్ర, నీరు, సరైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం అనే నియమాలను పాటిస్తున్నా. వీటి ఫలితంగానే ఎలాంటి ఇంగ్లిష్ మందులను వాడాల్సిన అవసరం నాకు ఇప్పటివరకు రాలేదు. డయాబెటిస్ వంటి వ్యాధుల బారిన పడలేదు'అని ఆయన వివరించారు. నేటి యువతరం కూడా

(మిగతా 2వ పేజీలో)



## ఈ నెల 22న ఇంటర్ ఫలితాలు



## ఢిల్లీలో కూలిన బహుళ అంతస్తుల భవనం

11 మంది మృతి, 11 మందికి గాయాలు

## కాలేజీ భవనం పైనుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య





## బీఆర్ఎస్ నేతల కోసమే ధరణి

నలుగురి స్వార్థం కోసం నాలుగు గోడల మధ్య రూపకల్పన

బీఆర్ఎస్ నేతల మాట వినలేదనే వీఆర్వో వ్యవస్థ రద్దు

ధరణిపై సదస్సులు పెట్టి ఉంటే నేతల వీపులు చింతపండయ్యేవి

అన్ని సమస్యలకు పరిష్కారంగానే భూ భారతి

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

గద్వాల జిల్లాలో ఉద్రిక్తతల మధ్య మంత్రి పర్యటన

నాగర్‌కర్నూల్/గద్వాల: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాలుగు గోడల మధ్య కూర్చొని, నలుగురి స్వార్థం కోసం రూపొందించిన చట్టమే ధరణి అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. శనివారం జోగుళాంబ గద్వాల జిల్లా ధరూరు, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో భూ భూరుతిపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండానే

27న ఇంటిపార్టీ పండుగకు బస్సుల్లో బయలెల్లాలె

సమయానికి సభా ప్రాంగణానికి చేరుకోవాలె

కనీవినీ ఎరుగని విధంగా విజయవంతం చేయాలె

అనుమానం వద్దు.. ఎన్నికలు ఎప్పుడొచ్చినా

తుఫాను వేగంతో అధికారంలోకి వస్తం : కేటీఆర్

సనత్‌నగర్ నేతలతో సభ సన్నాహక సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 19 : 'ఊరూరా.. వాడవాడలా గులాబీ జెండాలు ఎగరేసి హోరుగా నినదిస్తూ.. దిక్కులదిరేలా జై కొడుతూ ఈ నెల 27న ఇంటిపార్టీ ఆవిర్భావ సభకు దండులా కదంతొక్కాలె' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎక్కడైనా జెండా గద్దెలు లేకుంటే నిర్మించుకోవాలని, మరమ్మతులుంటే చేయించుకోవాలని (మిగతా 2వ పేజీలో)



## రాష్ట్రంలో తొలిసారి నిర్మల్‌లో మహిళా కమాండోస్

45 రోజులపాటు మహిళా కానిస్టేబుళ్లకు కఠోర శిక్షణ

టీం శివంగిగా పేరు..

ప్రారంభించిన మంత్రి సీతక్క



నిర్మల్‌టౌన్: వివిధ రంగాల్లో మహిళా శక్తి భాగస్వామ్యం వేగంగా పెరుగుతున్నా.. కొన్ని కష్టతరమైన రంగాల్లో ఇప్ప టికీ తక్కువగానే ఉన్నది. ముఖ్యంగా భద్రతా దళాలు, పోలీస్ విభాగాల్లో పురుషాధిక్యమే కొనసాగుతోంది. ఈ పరిస్థితిని మార్చే పనికి నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల పునాది వేశారు. త్రివిధ దళాల తరహాలో జిల్లాలో మహిళా కమాం డోస్‌ను తయారు చేశారు. పురుషులకు దీటుగా మహిళా కానిస్టేబుళ్లకు కఠోర శిక్షణ ఇచ్చి మెరికల్లా తయారుచేశారు. వారికి 'టీం శివంగి'గా నామకరణం చేశారు. టీం శివంగి కానిస్టేబుళ్లకు 45 రోజులపాటు కఠోర శిక్షణ ఇచ్చారు. శారీరక దృఢత్వం, పరుగు పందేలు, వెర్టికల్ రోప్ క్లైంబింగ్, మనుగడ పద్ధతులు, పోరాట నైపుణ్యాలు, పేలుడు పదార్థాల నిర్వహణలో శిక్షణ, (మిగతా 2వ పేజీలో)

# తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండానే

సూచించారు. బస్సుల్లో బయలుదేరి సమయానికి సభా ప్రాంగణానికి చేరుకోవాలని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలతో బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ విజయవంతంపై శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలుగునాట 25 ఏండ్లు మనుగడ సాగించిన రెండు పార్టీల్లో బీఆర్ఎస్ ఒకటని చెప్పారు. ఇన్నేండ్ల ప్రస్థానంలో అనేక ఎత్తుపల్లాలు ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ పంథాలో రాష్ట్రాన్ని సాధించిన ఘనత గులాబీ పార్టీకే దక్కిందని స్పష్టం చేశారు.

**అవమానాలను భరించి..**

నాడు కేసీఆర్ ఎన్నో ప్రతికూలతల మధ్య పార్టీని స్థాపించి, ఎన్నో ఎదురుదెబ్బలు తట్టుకొని, అనేక అవమానాలను భరించి రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ గుర్తుచేశారు. '2001లో మంత్రి పదవిని త్యజించి కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించిన సమయంలో ఆయన వెంట ఇంత బలగం లేదు. అంగ, అర్థ బలం లేదు. ఢిల్లీలో కాంగ్రెస్, బీజేపీ, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉన్నయి. తెలంగాణ కోసం ఎవరైనా కొట్లాడుతరా? లేదంటే గతంలో కాంగ్రెస్ నేతల మాదిరిగా రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల ఆకాంక్షను తాకట్టుపెడుతరా? అన్న అనేక అనుమానాలు ఉన్న రోజుల్లో కేసీఆర్ ఉద్యమాన్ని మొదలుపెట్టిండ్రు. బలమైన మూడు పార్టీలను ఎదిరించి ప్రత్యేక రాష్ట్ర పోరాటాన్ని సాగించిండ్రు. ప్రాణాలను పణంగా పెట్టి 2009 నవంబర్ 28న చేపట్టిన ఆమరణ దీక్షతోనే అప్పటి కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ప్రకటించింది' అని ఉద్ఘాటించారు. ఒక్క నెత్తురు చుక్క కూడా చిందించకుండా ఉద్యమ పంథాలో సబ్బండ వర్గాలను ఏకం చేసి, ఆర్ఎస్ఎస్ నుంచి ఆర్ఎస్‌యూ దాకా సమీకరించి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని చెప్పారు. తర్వాత అధికారం చేపట్టి పదేండ్లలో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తుచేశారు. 'సాధించిన రాష్ట్రానికి సారథ్యం వహించే అదృష్టం మీకే దక్కింది' అని అప్పటి ప్రధాని మన్మోహన్, రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ ఆశీర్వదించారని గుర్తుచేశారు. గొప్ప అడ్మినిస్ట్రేటర్ అని అప్పటి కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ ప్రశంసించారని చెప్పారు. కానీ ఇక్కడి కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాత్రం అలాంటి మహానేతపై అభాండాలు వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

**ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండానే**

కాంగ్రెస్ నాయకులు, ఉద్యమంతో ఏమాత్రం సంబంధంలేని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ఏర్పాటు ఘనత తమదిగా చెప్పుకోవడం విడ్డూరమని కేటీఆర్ పేర్కొన్నారు. '25 ఏండ్ల కిందట కొండా లక్ష్మణ్ బాపూజీ నిలయంలో ప్రస్థానం ప్రారంభించిన బీఆర్ఎస్.. 14 ఏండ్లు ఉద్యమ, పదేండ్లు అధికార పార్టీగా విజయవంతగా ముందుకు



సాగుతున్నది.. ఏడాదిన్నరగా ప్రతిపక్ష పాత్రలో అద్భుతంగా ప్రజల తరఫున పోరాడుతున్నది' అని గుర్తుచేశారు. ప్రజలు ఏ బాధ్యత అప్పగించినా అందులో ఇమిడిపోయి ప్రజాగొంతుకను వినిపిస్తున్న గులాబీ జెండానే ప్రజల గుండె ధైర్యమని వ్యాఖ్యానించారు.

**జీహెచ్ఎంసీ ఎన్నికల్లో చరిత్ర సృష్టించినం..**

2011లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 150 డివిజన్లలో 99 గెలుచుకొని బీఆర్ఎస్ చరిత్ర సృష్టించిందని కేటీఆర్ గుర్తుచేశారు. '2018 అసెంబ్లీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసినం. 2020లో జరిగిన గ్రేటర్ ఎన్నికల్లో ఎవరి మద్దతు లేకుండానే విజయం సాధించినం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండానే రెపరెపలాడింది. హైదరాబాద్ ప్రజల ముందు బీజేపీ, కాంగ్రెస్ ఆటలు సాగలేదు. మాయమాటలు పనిచేయలేదు. అన్ని ఎన్నికల్లోనూ రికార్డు స్థాయిలో గెలుపునందుకున్నం. హైదరాబాద్‌లో ఏ పార్టీ బలంగా ఉన్నదంటే చిన్న పిల్లాగాడినడిగినా బీఆర్ఎస్సే అని చెప్తరు' అంటూ స్పష్టంచేశారు. డీలిమిటేషన్‌తో హైదరాబాద్ పరిధిలోనే సీట్లు ఎక్కువగా పెరిగే అవకాశం ఉన్నందున పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టాలని సూచించారు.

**సర్కారు దురాగతాలను ఎండగట్టాలె**

'హైదరాబాద్‌లో హైడ్రా, మూసీ, హెచ్‌సీయూ భూముల మసుగులో రేవంత్ సాగించిన అరాచకానికి అన్ని రంగాలు అతలాకుతలమైనయ్. రియల్ ఎస్టేట్ రంగం ముంబై, బెంగళూరులాంటి చోట్ల పుంజుకుంటే రేవంత్ చేతగానితనంతో హైదరాబాద్‌లో కుదేలైంది. నిర్మాణ రంగంతో పాటు అన్ని రంగాలు దెబ్బతిన్నయి. అన్ని వర్గాలు ఆగమైనయి' అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఈ సర్కారు దురాగతాలను బీఆర్ఎస్ శ్రేణులు ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పిచ్చి పనులతో ప్రజల్లో అసహ్యం పెరుగుతున్నదని, ఎన్నికలెప్పుడు వచ్చినా బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తంచేశారు.



# అభివృద్ధికి అవరోధాలు

అ వసరం ఉందన్నారు. తెలంగాణ పోటీ అమరావతి, బెంగళూరు, ముంబయి, చెన్నైలతో కాదని, లండన్, టోక్యో వంటి అభివృద్ధి చెందిన నగరాలతోనేనని ఆయన అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో మీ అందరి సహకారం అవసరమని, ఎవరికి చేతనైనంత వారు చేయగలిగింది చేస్తే ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చని ఆయన పిలుపునిచ్చారు.

**నీరు, మన సంస్కృతికి, అభివృద్ధికి ప్రతీక**

టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్ పరిశీలించామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. నీరు, మన సంస్కృతికి, అభివృద్ధికి ప్రతీక అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనకు కొంతమంది అడ్డుపడుతున్నారని ఆయన విమర్శించారు. ఢిల్లీలో కాలుష్యంతో అన్ని సంస్థలకు సెలవులు ఇస్తున్న పరిస్థితి నెలకొందని, కేవలం కాలుష్యంతో ఢిల్లీ స్తంభించే పరిస్థితి ఉంటే మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళన చేయాలని తాను చెబుతున్నానని, మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమైన అంశాలు కాబోతున్నాయన్నారు. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం ఏమిటో మీకు తెలుసని మీ ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# కాలేజీ భవనం పైనుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య



చిలుకూరు: తాను చదువు కుంటున్న కళా శాల భవనం పైనుంచి దూకి బీటెక్ విద్యార్థి ని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన శనివారం సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల పరి ధిలోని రామాపురం వద్ద గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో చోటుచేసుకుంది. మంచి ర్యాల జిల్లా జైపూర్ మండలం పెగడప ల్లికి చెందిన లింగయ్య%-%లక్ష్మి దంపతుల కు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వీరిలో రెండో కుమార్తె కృష్ణవే ణి (21) గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ (సీఎస్ఈ) థర్డ్ ఇయర్ చదువు తూ హాస్టల్‌లో ఉంటోంది. ఉగాది రోజు ఇంటికి వెళ్లిన కృష్ణవేణి.. తిరిగి శుక్రవారం రాత్రి తన తల్లి లక్ష్మితో కాలేజీ హాస్టల్‌కు వచ్చి ఆమెతో కలిసి నిద్రపోయింది. ఉదయం 6 :30 గంటల సమయంలో వాష్‌రూమ్‌కు వెళ్లి వస్తానని చెప్పి రూంలో నుంచి బయటకు వెళ్లి కళాశాల భవనంపైకి ఎక్కి అక్కడి నుంచి దూకింది. దీంతో కృష్ణవేణి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. తోటి విద్యార్థులు కళాశాల యాజమా న్యానికి, అధ్యాపకులకు తెలియజే యగా.. వారు పోలీసులకు సమాచారం అందించారు.

# రాష్ట్రంలో తొలిసారి నిర్మల్‌లో మహిళా కమాండోస్

అధునాతన టెక్నాలజీతో కూడిన ఆయుధాల వినియోగం, వెపన్ హ్యాండ్లింగ్, ఫీల్డ్ సిగ్నల్స్, మ్యాప్ రీడింగ్, మ్యాప్ లేకుండా నావిగేట్ చేయడం, ఆకస్మిక వ్యూహాలు, శత్రువుల కదలికలు, అడవి సంకేతాలను చదవడం, నిఘా పద్ధతులు, ఆకస్మిక దాడి, ఎదురుదాడి కసరత్తులు, రహస్య స్థావరాలపై దాడులు చేయడం లాంటివి ఈ శిక్షణలో నేర్పించారు. ఈ శిక్షణ పొందినవారికి ఆయా విభాగాల్లో స్పెషల్ టీంలుగా నియమిస్తున్నారు.

**మంత్రి చేతుల మీదుగా ప్రారంభం**

శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి సీతక్క టీం శివంగిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎస్పీ జానకీ షర్మిల చేస్తున్న కృషిని అభినందించారు. మామడ చిట్టడవిలో తప్పిపోయిన నలుగురు మహిళలను వెతికి పట్టుకోవడంలో ఎస్పీ, సిబ్బంది పడ్డ కష్టాన్ని కొనియాడారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కూడా ఇలాగే శివంగి టీంలు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలని సూచించారు. శిక్షణలో కష్టంతో కాకుండా ఇష్టంగా నేర్చుకోవాలని తెలిపారు.

# 6 గంటల నిద్ర, 2 గంటల వ్యాయామం

ఇటువంటి నియమాలను పాటించి, మరో 40%-%50 ఏళ్ల ఆయుర్దాయం పెంచుకోవాలని, దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. 'శారీరక ఆరోగ్యం కోసం రోజులో రెండు గంటలను వ్యాయామం కోసం కేటాయించండి, మెదడు ఆరోగ్యం కోసం ఆరుగంటలపాటు నిద్రపోండి. ఇది చాలా అవసరం. ఇదే నా అనుభవం'అని ఆయన పేర్కొన్నారు. అనంతరం, అమిత్ షా పాటిస్తున్న ఆరోగ్య సూత్రాలను ప్రధాని మోదీ ఎక్స్‌లో కొనియాడారు. 'ఆహారంలో నూనెలను తగ్గించుకోవడం వంటి చిన్నచిన్న మార్పులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఒబెసిటీపై అవగాహన కల్పిద్దాం. ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం'అంటూ ఆయన పిలుపునిచ్చారు.

# ఢిల్లీలో కూలిన బహుళ అంతస్తుల భవనం

## 11 మంది మృతి, 11 మందికి గాయాలు



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీలోని శక్తి విహార్ ప్రాంతంలో శనివారం బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కుప్పకూలింది. ఈ ఘటనలో 11 మంది చనిపోగా, 11 మంది క్షతగాత్రులయ్యారు. ముస్తఫాబాద్‌లోని 20 ఏళ్లనాటి నాలుగంతస్తుల భవనం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా కూలి, శిథిలాల దిబ్బగా మారిపోయింది. శిథిలాల కింద పడి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆ భవన యజమాని తెహ్సీన్, ఆయన కుమారుడు, కోడలు, వారి ఆరేళ్లలోపు ముగ్గురు పిల్లలు, తెహ్సీన్ మరో కోడలు ఉన్నారు. ఆస్పత్రిలో చికిత్స అనంతరం కొందరిని డిశ్చార్జి చేశారు. వీరిలో తెహ్సీన్ మరో కుమారుడు చాంద్ కూడా ఉన్నారు. తెహ్సీన్ భార్య సహా 9 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటన సమయంలో ఆ భవనంలో 22 మంది ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులతోపాటు ఎన్‌డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలను ప్రారంభించారు.

**ప్రమాదకరమైన ఘటన**

ఘటనా ప్రాంతంలో సహాయక చర్యలను ఎన్‌డీఆర్ఎఫ్ డీఐజీ మొహ్సేన్ షాహిదీ పర్యవేక్షించారు. భవనాలు ఇలా ఆకస్మికంగా కూలడాన్ని సాంకేతికంగా తాము 'పాన్‌కేక్ కొల్లాప్స్'గా పిలుస్తుంటామన్నారు. 'ఇది ప్రమాదకరమైంది. ఇలాంటి సమయాల్లో బాధితులు ప్రాణాలతో బయటపడేందుకు అవకాశాలు చాలా తక్కువ. అయినప్పటికీ, సహాయక చర్యలు చురుగ్గా కొనసాగిస్తున్నాం'అని చెప్పారు. ఇరుకైన ప్రాంతం కావడంతో శిథిలాలను జాగ్రత్తగా తొలగించాల్సి వచ్చిందని వివరించారు. బాధితులందరినీ ముందుగా గురు తేజ్ బహదూర్ ఆస్పత్రికి తరలించామన్నారు.

**నిర్మాణ పనులే కారణమా?**

గ్రౌండ్ ఫ్లోర్‌లో కొత్తగా మూడు దుకాణాల నిర్మాణం కోసం చేపట్టిన పనులే ప్రమాదానికి కారణం కావచ్చని పోలీసులు తెలిపారు. కొన్నేళ్లుగా మురుగు నీరు భవనం గోడల్లోకి చొరబడుతుండటం వల్ల పగుళ్లతో బలహీనపడి ప్రమాదానికి దారి తీసినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిసరాల్లో భూమి కంపించిందన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రమాదకరమైన స్థితిలో ఇటువంటి నాలుగైదు భవనాలున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. భవనం కుప్పకూలి పలువురు మృతి చెందడంపై సీఎం రేఖా గుప్తా విచారం వ్యక్తం చేశారు. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తునకు ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## మే 2న కేదార్‌నాథ్ ధామ్ యాత్ర ప్రారంభం..

# మే 4న బద్రీనాథ్ ఆలయం ఓపెన్

న్యూఢిల్లీ: కేదార్‌నాథ్ ధామ్ తలుపులు మే 2న అధికారికంగా భక్తుల కోసం తిరిగి తెరవబడతాయని.. అలాగే, బద్రీనాథ్ ధామ్ ద్వారాలు మే 4న తెరుచుకుంటాయని శ్రీ బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ప్రతినిధి తెలిపారు. ఇక, రెండవ కేదార్ గా పిలువబడే మద్మహేశ్వర్ ఆలయం గర్భగుడి మే 21న, మూడవ కేదార్ గా పిలువబడే తుంగ్నాథ్ ఆలయం ద్వారాలు మే 2న తిరిగి తెరవనున్నట్లు తెలిపారు. చార్ ధామ్ యాత్ర భారతదేశంలోని అత్యంత పవిత్రమైన తీర్థయాత్రలలో ఒకటి. ఇది నాలుగు పవిత్ర పుణ్యక్షేత్రాలైన యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ వరకు కొనసాగుతుంది. ఈ యాత్ర యమునోత్రితో ప్రారంభమై.. గంగోత్రి, కేదార్‌నాథ్ మీదుగా బద్రీనాథ్‌లో ముగుస్తుంది. యమునోత్రి ధామ్ ఏప్రిల్ 30న గంగోత్రి ధామ్‌తో పాటు తెరుచుకోనుంది.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ నక్సలైట్ల వారసులు

కాంగ్రెస్ పైనా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలకు దూరంగా ఉండే ది, ఓటింగ్ ను బహిష్కరించేది నక్సలైట్లు మాత్రమేనని అన్నారు. ఆ నక్సలైట్ల వారసులే కాంగ్రెస్, బీఆర్ఎ స్ నేతలని మండిపడ్డారు. అలాంటి పార్టీలను రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల విప్‌లకు భయపడి ఓటింగ్‌కు దూరంగా ఉన్నా, మ జ్లిస్ పార్టీని గెలిపించినా ఆయా పార్టీల కార్పొరేటర్ల రాజకీయ భవిష్యత్తు ఖతం కాబోతోందని హె చ్చరించారు. తెలంగాణలోని 85 శాతం హిం దువులంతా తీవ్రమైన ఆగ్రహంతో ఉన్న విషయా న్ని గుర్తు చేశారు. విప్ లకు భయపడి నిర్ణయం తీసుకుంటారో, ఓ టింగ్ కు హాజరై మజ్లిస్ ను ఓ డిస్తారో తేల్చుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ కా ర్పొరేటర్లకు సూచించారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఆ రెం డు పార్టీలు పోటీ చేయకుండా మజ్లిస్ ను గెలిపించాలని చూస్తున్నాయ న్న ఆయన 15 నిమిషాలు టై మిస్తే హిందువుల ను నరికి చంపుతామన్న మజ్లిస్ తో కలిసి ఆ రెం డు పార్టీలు అంటకాగుతున్నాయని ఆరోపించా రు. హిందువుల మనోభావాలను వివరించి బీజే పీ అభ్యర్థి గౌతమ్ రావును గెలిపించాలని కో రారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, డాక్టర్ మనోహర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, గౌతమ్ రావు, రాంచంద్రరావు, లంకల దీపక్ రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, గుండగోని భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో బలోపేతంపై బీఎస్పీ దృష్టి

**ఘర్ వాపసీకి సిద్ధమైన బహిష్కృత నేతలు**

**యూపీ అసెంబ్లీ ఎన్నికలపై మాయావతి గురి**



న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీఎస్పీ అధినేత్రి మాయావతి రాజకీయ పావులు కదుపుతున్నారు. మరో రెండేళ్లలో జరగనున్న ఎన్నికల్లో ఈసారైనా కనీసం డబుల్ డిజిట్‌తో అసెంబ్లీలోకి అడుగుపెట్టాలన్నది ఆమె లక్ష్యంగా ఉంది. ఇందులో భాగంగా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ముఖ్యంగా ఘర్‌వాపసీ పై దృష్టి పెట్టారు. ఆకాశ్ ఆనంద్, నగీనా మాజీ ఎంపీ గిరీశ్ చంద్ర తిరిగి పార్టీలోకి వచ్చిన తర్వాత, పశ్చిమ యూపీ ప్రాంతానికి చెందిన పార్టీ మాజీ నాయకులను దారి లోకి తెచ్చుకునేందుకు వ్యూహ రచన చేస్తున్నారు. బీఎస్పీ నుంచి బహిష్కరణకు గురైన, బయటకు వెళ్లిన కొందరు నేతలు తిరిగి పార్టీలోకి వచ్చేందుకు సానుకూలత వ్యక్తం చేస్తున్నారు. ఇందులో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. వీరంతా తిరిగి పార్టీ ఛత్రం కిందికి వస్తే బీఎస్పీ క్షేత్రస్థాయిలో బలోపేతమవుతుందని ఆమె అంచనాగా ఉంది.

# బీఆర్ఎస్ నేతల కోసమే ధరణి

బీఆర్ఎస్ నాయకులు చెప్పినట్లు చేయలేదని వీఆర్వో వ్యవస్థనే రద్దు చేశారని ఆరోపించారు. ఎప్పుడైనా, ఏ నియోజకవర్గంలోనైనా ధరణిపై సమావేశం పెట్టారా? అన్ని ప్రశ్నించారు. ఒకవేళ సమావేశం పెట్టి ఉంటే నాయకుల వీపులు చింతపండయ్యేవని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, వారి బంధువుల కోసమే ధరణి తెచ్చారని ఆరోపించారు. ధరణిలో రాత్రికి రాత్రే భూ యజమానుల పేర్లు మారిపోయేవని తెలిపారు. అన్ని సమస్యలకు పరిష్కారంగానే భూ భారతి చట్టం తెచ్చామని చెప్పారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేష్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మేఘారెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గద్వాల జిల్లా ధరూరు మండలంలో మంత్రి పర్యటన ఉద్రిక్తతలు, అలకల మధ్య సాగింది. అవగాహన సదస్సు పూర్తిగా అధికారిక కార్యక్రమం కావడంతో అధికారులు ప్రొటోకాల్ పాటించారు. దీంతో మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సభా వేదికపైకి రాకుండా దూరంగా ఉండిపోయారు. దీంతో వారి అనుచరులు ఆందోళనకు దిగారు. కాసేపు అక్కడే వేచి చూసిన సంపత్‌కుమార్ వేదికపైకి పిలవకపోవడంతో సభాప్రాంగణం నుంచి వెళ్లిపోయారు. సరిత అనుచరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమ నాయకురాలిని ఇలా అవమానించడం ఏంటని మండిపడ్డారు. లోక్‌సభ సభ్యుడు మల్లురవితో వాగ్వివాదానికి దిగారు. దీంతో ఆయన వారిని సముదాయించారు. స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా సరిత, సంపత్‌కుమార్ వర్గీయులు నినాదాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందినట్లు చెబుతున్న ఎమ్మెల్యే.. ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో సభాముఖంగా ప్రకటించాలని నినాదాలు చేయడంతో సభలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆందోళన చేస్తున్న నాయకులు, కార్యకర్తలను పోలీసులు సభా ప్రాంగణానికి దూరంగా తీసుకెళ్లారు.

**హెలిప్యాడ్‌లో మంటలు:** మంత్రి పొంగులేటి పర్యటనలో చిన్న అపశ్రుతి చోటు చేసుకుంది. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వద్ద ఉన్న హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ ల్యాండింగ్ సిగ్నల్ కోసం స్మోక్ ఫైర్ చేసిన సమయంలో కింద ఉన్న ఎండు గడ్డికి మంటలు అంటుకున్నాయి. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. దీంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు.

# ఈ నెల 22న ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్: ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఈనెల 22న విడుదల చేయనున్నట్లు తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డు కార్యదర్శి ఎస్.కృష్ణ ఆదిత్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు విద్యాభ వన్‌లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ ఫలితాలను విడుదల చేస్తారు. కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా హాజరు కానున్నారు. విద్యార్థులు/తల్లి దండ్రులు ఫలితాల కోసం బోర్డు అధికారిక వెబ్‌సైట్ tgbie.cgg.gov.in ద్వారా ఫలితాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఐవీఆర్ పోర్టల్ 9240205555 ఫోన్‌నంబర్ ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చు.

# సంపాదకీయం

## జాలువారిన జ్ఞాపకాలు

గోపాల్‌కృష్ణ గాంధీ జీవన యాత్ర అష్ట పదులలోకి ప్రవేశించనున్నది. 22 ఏప్రిల్ 2020న ట్విట్టర్‌పై (అప్పటికింకా అది %శ%గా మారలేదు) ఒక థ్రెడ్ (ట్వీట్‌ల పరంపర)ను పోస్ట్ చేశాను. 'మన మధ్య నడయాడుతున్న ఒక విశిష్ట....

గోపాల్‌కృష్ణ గాంధీ జీవన యాత్ర అష్ట పదులలోకి ప్రవేశించనున్నది. 22 ఏప్రిల్ 2020న ట్విట్టర్‌పై (అప్పటికింకా అది %శ%గా మారలేదు) ఒక థ్రెడ్ (ట్వీట్‌ల పరంపర)ను పోస్ట్ చేశాను. 'మన మధ్య నడయాడుతున్న ఒక విశిష్ట భారతీయుని 75వ జన్మదినోత్సవ సందర్భమిది: ఆ ప్రముఖుడు ప్రజాసేవకుడు, దౌత్యవేత్త, రచయిత, విద్వజ్ఞుడు గోపాల్‌కృష్ణ గాంధీ'. మాతృదేశానికి ఆయన అందించిన సేవలు, ఆకర్షణీయమైన వ్యక్తిత్వం, సౌహార్దపూర్వకమైన నడవడి గురించి ప్రస్తుతిస్తూ చివరకు ఆయనకు నేను వ్యక్తిగతంగా ఎలా రుణపడి ఉన్నదీ పేర్కొన్నాను. ఆధునిక భారతదేశ చరిత్ర, మహాత్మాగాంధీ గురించి మరెవ్వరి కంటే కూడా ఎక్కువగా ఆయన నాకు బోధించారు'. ఐదు సంవత్సరాలు గడిచిపోయాయి. మరి మూడు రోజుల్లో గోపాల్ 80వ వసంతంలోకి వెళ్లనున్నారు. ఇప్పుడు ఆయన, తన సొంత జీవన ప్రస్థానంతో సమాంతరంగా సాగిన మన సమున్నత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్య పురోగతి, తిరోగతిపై ఒక జ్ఞానదాయక గ్రంథాన్ని కానుకగా అందించడం ద్వారా నన్ను (ఇంకా ఎంతో మంది భారతీయులను) మరెంతగానో రుణగ్రస్తుడిని చేసుకున్నారు. తన విస్తృత అధ్యయనం, భారత్ గురించిన ప్రగాఢమైన అవగాహనతో చారిత్రక ఘటనల వృత్తాంతాలతో మేళవించిన వ్యక్తిగత జ్ఞాపకాల విలక్షణ చరిత్ర అది. ఆయన వచనం అద్భుతమైనది. మన ఆలోచనాశీలతను సునిశితం చేసేది, రచయిత స్ఫూర్తిదాయక జీవిత గమనాన్ని, మన రిపబ్లిక్ సమున్నత, సంక్షోభ భరిత ప్రస్థానాన్ని, మునుపెన్నడూ చూడని చాలా అరుదైన ఛాయచిత్రాలతో సహా అక్షరీకరించిన గ్రంథమది. హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ, తమిళ చలనచిత్రాల గురించిన ప్రేమపూర్వకమైన ప్రస్తావనలు ఎన్నో ఉన్నాయి. సాహిత్యం, వైదుష్యం, ప్రజాసేవతో పాటు సినిమాలు సైతం ఆయన జీవితాన్ని ప్రభావదాయకంగా తీర్చిదిద్దాయన్నది స్పష్టం.

గోపాల్ తాజా గ్రంథం స్వతంత్ర భారత తొలి సంవత్సరాలను, ప్రత్యేకించి మహాత్ముని చివరి నిరాహార దీక్షలు, ఆయన బలిదానం, నెహ్రూ పటేల్ మధ్య విభేదాలు, దేశ హితానికై వారి సమన్వయ కృషి గురించి విశదమైన కథనాలతో ప్రారంభమవుతుంది. ఆ తరువాత కాలక్రమానుసారంగా ప్రతి సంవత్సరం గురించి క్లుప్త, ఉల్లాసకరమైన కథనాలతో కొనసాగి, చివరి దశాబ్దంన్నర కాలం గురించి ఒక ఏకీకృత అధ్యాయంతో ముగుస్తుంది. స్వాతంత్ర్య ఆగమనం, దేశ విభజన తరుణంలో జన్మించిన గోపాల్‌కృష్ణ గాంధీ మన రిపబ్లిక్‌తో పాటు ఎదుగుతూ వచ్చారు. దేశభక్తి ప్రపూరితులైన తల్లిదండ్రులు దేవదాస్ (మహాత్ముని కుమారుడు), లక్ష్మి (రాజాజీ కుమార్తె) ఆయన మేధో పరిణామాన్ని ప్రభావితం చేశారు. తన తోబుట్టువులు తార, రాజ్‌మోహన్, రామచంద్ర గురించి కూడా గోపాల్ అవ్యాజ ప్రేమాదరాలతో రాశారు. ఇంకా వివాదాస్పద ప్రధానమంత్రులు, లోక విఖ్యాతులుకాని ఉపాధ్యాయులు, సంఘ సేవకులు, ఎంతో మంది ఆసక్తిదాయక ప్రభావశీల వ్యక్తుల గురించిన విశేషాలు కూడా మనకు గోపాల్ గ్రంథం ద్వారా తెలుస్తాయి. గోపాల్ తన మాతామహుడు చక్రవర్తుల రాజగోపాలాచారి (రాజాజీ) గురించి సహజంగానే ప్రముఖ ప్రాధాన్యంతో రాశారు. స్వతంత్ర భారతదేశంలో అత్యున్నత పదవిని అధిష్టించిన రాజాజీ, తన రాజకీయ జీవితోన్నతికి బాటలు వేసిన భారత జాతీయ కాంగ్రెస్‌ను విడనాడి 'స్వతంత్ర పార్టీ' అనే ప్రతిపక్షాన్ని వ్యవస్థాపించారు. 'తన జీవితంపై ఏకైక అతి పెద్ద ప్రభావం' తన మాతామహుడేనని గోపాల్ వివరించారు.ోపాల్ పదే పదే ప్రస్తావించిన రెండో వ్యక్తి సాటిలేని సంగీత విదుషీమణి ఎమ్ఎస్ సుబ్బులక్ష్మి. కుటుంబ స్నేహితురాలు అయిన సుబ్బులక్ష్మి సంగీతం, సమున్నత వ్యక్తిత్వం గోపాల్ జీవితంపై ఒక అజరామరమైన ప్రభావం. ఆయనను బాగా ప్రభావితం చేసిన మూడో వ్యక్తి జయప్రకాశ్ నారాయణ్. ఆయన పరిపూర్ణ చిత్తశుద్ధి, ప్రశాంత వక్తృత్వం, ముఖ వర్చస్సు, అన్నిటినీ మించి ఆయన ఆంగ్ల భాషా గరిమ తనను బాగా ప్రభావితం చేశాయని గోపాల్ రాశారు. భారత్%–%చైనా సంఘర్షణ కాలంలో తన అభిమాని ఆహ్వానంపై జయప్రకాశ్ ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కళాశాలలో ఒక ఉపన్యాసం వెలువరించారు. 'స్వాతంత్ర్యోద్యమ కాలంలో జాతీయవాదం అంటే వలసపాలన నుంచి విముక్తికై పోరాడడం, కోల్పోయిన ఆత్మగౌరవాన్ని పునః సాధించుకోవడం, స్వావలంబన అహింసాత్మకంగా శాసనోల్లంఘన చేయడంగా వర్ధిల్లిందని చెప్పారు. స్వాతంత్ర్య సాధన అనంతరం అసహనం, యుద్ధోన్మాదం, ఇరుగు పొరుగు దేశాలను బెదిరించడం, శ్రుతి మించిన దేశభక్తిని జాతీయ వాదంగా అర్థం చేసుకుంటున్నారని జయప్రకాశ్ ఆవేదన వ్యక్తం చేశారు'.

గోపాల్ మనో ప్రపంచం నుంచి జాలువారిన ఈ జ్ఞాపకమూ, 1960ల్లో ప్రభుత్వ వ్యవహారాల్లో ఆంగ్లభాష వాడకాన్ని పూర్తిగా త్యజించేందుకు జరిగిన ప్రయత్నాలపై కథనమూ రెండూ నేరుగా వర్తమానంతో సంభాషించేవే. గోపాల్ ఇలా రాశారు: 'నేను బాధతప్త హృదయంతో నలిగిపోయాను. హిందీని అభిమానిస్తాను, అయితే దాని సామ్రాజ్యవాద డాంబికాన్ని ద్వేషిస్తాను.

-ఎడిటర్

## ఆఫ్ఘనిస్తాన్‌లో మరో భారీ భూకంపం.. భారత్‌పైనా ఎఫెక్ట్..

, థాయ్‌లాండ్ భూకంపం ఏ స్థాయిలో నష్టాన్ని మిగిల్చిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ విషాద ఘటన మర్చిపోక ముందే ఆఫ్ఘనిస్తాన్‌లో మరో సారి భారీ భూకంపం సంభవించింది. శనివారం మధ్యాహ్నం 12:17 గంటల సమయంలో భూకంపం సంభవించింది.మయన్మార్, థాయ్‌లాండ్ భూకంపం ఏ స్థాయిలో నష్టాన్ని మిగిల్చిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ విషాద ఘటన మర్చిపోక ముందే ఆఫ్ఘనిస్తాన్‌లో మరోసారి భారీ భూకంపం సంభవించింది. శనివారం మధ్యాహ్నం 12:17 గంటల సమయంలో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టరు స్కేలుపై 5.8గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ పేర్కొంది. భూ ప్రకంపనలతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ప్రాణాలు కాపాడుకునేందుకు అంతా పరుగులు తీశారు. అయితే ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.అఫ్ఘానిస్థాన్ తజికిస్థాన్ సరిహద్దుల్లో 130 కిలోమీటర్ల లోతులో భూకంపం అధికారులు చెబుతున్నారు. ఈ స్థాయిలో భూమి కంపించడం మూడు రోజుల్లో ఇది రెండోసారి అని తెలిసింది. సరిహద్దు ప్రాంతం కావడంతో ఈ భూకంపం ఎఫెక్ట్ పాకిస్తాన్‌పై కూడా పడింది. అలాగే ఇటు భారత్‌లోని జమ్మూ కాశ్మీర్, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో తేలికపాటి భూప్రకంపనలు సంభవించినట్లు తెలిసింది.

# చైనాను ఒంటరిని చేద్దాం



చైనాతో వాణిజ్య యుద్ధంలో ట్రంప్ మరింత కఠినంగా వ్యవహరిస్తూ 245 శాతం వరకు సుంకాలు విధించారు. చైనా ఉత్పత్తులపై ప్రత్యేకంగా అధిక సుంకాలు వేసి ఒత్తిడి పెంచాలని అమెరికా యత్నిస్తోంది. వాణిజ్య, సుంకాల యుద్ధంలో తమతో ఢీ అంటే ఢీ అన్నట్టుగా వ్యవహరిస్తూ తలనొప్పిగా మారిన చైనాను కట్టడి చేసేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యోచిస్తున్నారు! సుంకాలకు సంబంధించి ఇతర దేశాలు తమతో చర్చలకు వచ్చినప్పుడు.. చైనాతో వాణిజ్య కార్యకలాపాలను తగ్గించుకోవాలని వాటిపై ఒత్తిడి తేవడం ద్వారా డ్రాగన్ దేశాన్ని ఒంటరిని చేసేందుకు ఆయన ప్రణాళికలు రచిస్తున్నట్టు పేర్కొంటూ అమెరికాకు చెందిన వాల్‌స్ట్రీట్ జర్నల్ ఒక కథనాన్ని ప్రచురించింది. ప్రతీకార సుంకాల బారి నుంచి తప్పించుకోవాలంటే.. తమ తమ దేశాల గుండా చైనా ఉత్పత్తుల రవాణాకు అనుమతులు నిరాకరించాలని, చైనా కంపెనీలు తమ భూభాగంలో లేకుండా చూడాలని అడిగేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమైనట్టు అందులో పేర్కొంది. అందుకు ఆయా దేశాలు అంగీకరిస్తే చైనా ఆర్థికంగా దెబ్బతింటుంది.పైగా.. తమతో చర్చలకు సిద్ధమైనప్పుడు డ్రాగన్ దేశానికి పెద్దగా డిమాండ్లు చేసే అవకాశం ఉండదని అమెరికా భావిస్తోంది. ఈమేరకు ఇప్పటికే అమెరికా దీనిపై కొన్ని దేశాలతో చర్చించినట్టు కూడా వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది.సుంకాల విషయంలో తనతో ఢీ అంటే ఢీ అన్నట్టుగా వ్యవహరిస్తున్న చైనాపై ప్రతీకార సుంకాన్ని అమెరికా నిశ్శబ్దంగా 245 శాతానికి పెంచేసిందా? శ్వేతసౌధం విడుదల చేసిన ఫ్యాక్ట్ షీట్ ప్రకారం చైనా ఉత్పత్తులపై సుంకాల భారాన్ని అమెరికా ఏకంగా 145% నుంచి 245 శాతానికి.. అంటే ఏకంగా మరో 100 శాతం మేర పెంచేసినట్టు. అయితే, వైట్‌హౌస్ ఫ్యాక్ట్‌షీట్‌లో పేర్కొన్న 245 శాతం మాట నిజమేగానీ.. అది చైనా నుంచి అమెరికా చేసుకునే అన్ని ఉత్పత్తులపైనా గంపగుత్తగా వేసే భారం కాదు. ఆ విషయం ఫ్యాక్ట్ షీట్‌లోనే స్పష్టంగా ఉంది. 125 శాతం ప్రతీకార సుంకం, 20% ఫెంటైనిల్ సుంకంతోపాటు.. కొన్ని వస్తువులపై 7.5 శాతం నుంచి 100 శాతం దాకా అదనంగా సుంకాలు ఉన్నట్టు అందులో పేర్కొంది. ఉదాహరణకు.. చైనా నుంచి దిగుమతి చేసుకునే సిరంజిలు, సూదులపై అత్యధికంగా 245 శాతం సుంకాలున్నాయి. 2024లో జో బైడెన్ హయాంలో వాటిపై 100 శాతం సుంకాలు విధించారు. ట్రంప్ అధికారంలోకి వచ్చాక 20% ఫెంటైనిల్ సుంకాలు వేశారు. తర్వాత.. ఏప్రిల్ 2న ప్రపంచ దేశాలన్నింటిపైనా విధించిన ప్రతీకార సుంకాల్లో భాగంగా చైనాపై 34 శాతం విధించారు. దానికి చైనా దీటుగా స్పందించి తానూ ప్రతీకార సుంకాన్ని విధించడంతో.. ఆ సుంకాన్ని క్రమక్రమంగా పెంచుకుంటూ 125 శాతానికి తీసుకెళ్లారు. అది 125 శాతం, ఫెంటైనిల్ సుంకం 20 శాతం కలిపితే.. 145 శాతం అయ్యింది. సిరంజిలు, సూదులపై బైడెన్ హయాంలో విధించిన 100 శాతాన్ని కూడా కలుపుకొంటే వాటిపై భారం 245 శాతానికి చేరింది. అలాగే.. చైనా నుంచి దిగుమతి చేసుకునే ఊలు స్వెటర్లపై అమెరికా సుంకాల భారం ప్రస్తుతం 168.5 శాతంగా ఉంది. ఇలా ఉత్పత్తిని బట్టి సుంకాల్లో తేడా ఉంటుంది. కాగా.. వైట్‌హౌస్ ఫ్యాక్ట్ షీట్‌లో పేర్కొన్న 245 శాతం సుంకాల గురించి చైనా విదేశాంగ మంత్రిని మీడియా ప్రశ్నించగా.. పన్ను రేట్ల గురించి అమెరికానే అడగాలని ఆయన సూచించారు. సుంకాలు, వాణిజ్య యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరని మరోసారి తేల్చిచెప్పారు. చైనా ఇలాంటి వాటికి భయపడదని తేల్చిచెప్పారు.

మేం సిద్ధమే కానీ..తాను విధించిన ప్రతీకార సుంకాల దెబ్బకు ప్రపంచ దేశాలన్నీ తమతో చర్చలు జరిపి, వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి తహతహలాడుతున్నాయని పదేపదే చెబుతున్న ట్రంప్‌కు.. చైనా ప్రతీకార చర్యల సెగ బాగానే తగులుతున్నట్టు కనిపిస్తోంది. అలాగని చైనాతో చర్చల కోసం తామే ముందడుగు వేయాలంటే అహం అడ్డొస్తోంది. దీంతో.. 'కిందపడ్డా నాదే పైచేయి' అనే సామెత చందంగా అగ్రరాజ్యం వ్యవహరిస్తోంది. "చైనాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి ట్రంప్ సిద్ధంగానే ఉన్నారు. కానీ.. చర్చల దిశగా మొదటి అడుగు బీజింగే వెయ్యాలి" అంటూ వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కారొలిన్ లీవిట్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. "ఇప్పుడు బంతి చైనా కోర్టులో ఉంది. ఆ దేశమే మాతో ఒప్పందం కుదుర్చుకోవాలి. ఆ దేశంతో మేము ఏ ఒప్పందాలూ చేసుకోనవసరం లేదు" అని ఆమె పేర్కొన్నారు. చైనాతో ఒప్పందానికి సిద్ధంగా ఉన్నట్టు ట్రంప్ తనతో స్వయంగా తెలిపినట్టు ఆమె వెల్లడించారు.

# భారతీయులపై చైనా వీసాల వర్షం!



సుంకాల యుద్ధంలో అమెరికాతో పోరాటం చేస్తున్న చైనా, భారత్ పట్ల తన వైఖరిని మార్చుకుని 85 వేలకుపైగా వీసాలను మంజూరు చేసింది. ఇది పరస్పర సంబంధాలను బలోపేతం చేయడంలో భాగంగా జరిగిందని చెబుతూ, భారతీయుల్ని చైనా సందర్శించమని ఆహ్వానిస్తోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సుంకాల సమరం చేస్తున్న చైనా.. భారత్ విషయంలో తన పంథా మార్చుకున్నట్టు తెలుస్తోంది. భారతీయులపై డ్రాగన్ కంట్రీ వీసాల వర్షం కురిపిస్తోంది. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఈ నెల 9వ తేదీ మధ్య దాదాపు 85 వేలకు పైగా వీసాలను మంజూరు చేసింది. ఇరు దేశాల ప్రజల మధ్య పరస్పర సంబంధాలను పెంపొందించే క్రమంలోనే ఇంత భారీ సంఖ్యలో వీసాలు మంజూరు చేసినట్టు భారత్‌లోని చైనా రాయబారి జు ఫీహాంగ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. "ఇండియన్ ఫ్రెండ్స్ మరింత మంది మా దేశాన్ని సందర్శించాలి. చైనా ద్వారాలు తీసే ఉంటాయి. సురక్షితం. స్నేహపూరిత వాతావరణాన్ని అనుభవించండి" అని ఫీహాంగ్ ఆహ్వానించారు. కాగా, గత 2023 ఏడాది మొత్తంలో భారతీయులకు 1.8 లక్షల వీసాలను మాత్రమే మంజూరు చేసిన చైనా ఈ ఏడాది తొలి నాలుగు(జనవరి 1–ఏప్రిల్ 9) మాసాల్లోనే 85 వేలకుపైగా వీసాలు ఇవ్వడం గమనార్హం. అంతేకాదు, వీసా దరఖాస్తుల్లో పలు ముఖ్యమైన సడలింపులు కూడా ఇచ్చింది. కేవలం అవసరమైన సమాచారాన్ని మాత్రమే కోరుతోంది. వీసా దరఖాస్తు దారులు వాటిని సమర్పించడానికి ఆన్‌లైన్ అప్పాయింట్‌మెంట్ బుక్ చేసుకునే విధానాన్ని తొలగించి, నేరుగా వీసా కేంద్రాల వద్ద దరఖాస్తులు సమర్పించే సౌలభ్యం కల్పించారు. అదేవిధంగా 180 రోజులకంటే తక్కువగా చైనాలో ఉండాలని భావించే వారికి బయోమెట్రిక్ డేటా, వేలి ముద్రలు వంటివాటిని మినహాయించారు. వీటితోపాటు.. వీసా ఫీజును కూడా తగ్గించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ఎడతెగని సుంకాలపై పోరాడేందుకు తమతో కలిసి రావాలని భారత్ సహా పలు దేశాలకు చైనా పిలుపునిచ్చింది. సుంకాల పేరుతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ట్రంప్‌కు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని భారత్‌లోని చైనా దౌత్యకార్యాలయ అధికార ప్రతినిధి యు జింగ్ వ్యాఖ్యానించారు. భారత్, చైనాలు రెండూ అభివృద్ధి చెందుతున్న అతి పెద్ద దేశాలని, ఈ నేపథ్యంలో అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా సంయుక్త పోరాటం చేయాల్సి ఉందన్నారు. ఇదిలావుంటే, ట్రంప్ విధించిన సుంకాలపై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు రావడంతో ఆయన ఇతర దేశాల విషయంలో కొంత వెనక్కి తగ్గారు. కానీ, చైనా విషయంలో తన పంతాన్ని కొనసాగిస్తున్నారు.

## టైమ్స్ జాబితాలో ట్రంప్, యూనస్.. చోటు కోల్పోయిన ఇండియన్స్




టైమ్స్ మ్యాగజైన్ ఎప్పట్లాగే ఈ ఏడాదీ ప్రపంచంలో అత్యంత ప్రభావశీలురైన టాప్ 100 వ్యక్తుల జాబితా విడుదల చేసింది. కానీ, ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే ఈసారి భారత్ నుంచి ఒక్కరంటే ఒక్కరికి కూడా ఈ జాబితాలో చోటు దక్కలేదు. టైమ్స్ మ్యాగజైన్ 2025 గానూ ప్రపంచంలో వివిధ రంగాలకు చెందిన 100 మంది మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ జాబితాను విడుదల చేసింది. ఇందులో ట్రంప్, నోబెల్ బహుమతి గ్రహీత.. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ప్రపంచ కుబేరుడు.. టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ వంటి ప్రముఖులు ఉన్నారు. ఏప్రిల్ 17న విడుదలైన ఈ జాబితాలో రాజకీయాలు, సైన్స్, కళలు, ఇతర క్రియాశీల రంగాల్లో ప్రజలను అత్యంత ప్రభావితం చేసిన వ్యక్తులను ఎంపిక చేస్తారు. అయితే, ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో తొలిసారి భారతీయ పౌరుల్లో ఒక్కరికీ కూడా చోటు దక్కకపోవడం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కానీ, 11 సంవత్సరాల వయసులో భారతదేశం నుంచి అమెరికాకు వలస వెళ్లి వెర్టెక్స్ ఫార్మాస్యూటికల్స్ వ్యవహరిస్తున్న రేష్మా కేవల్రమణికి లీడర్స్ విభాగంలో టైమ్స్ జాబితాలో స్థానం దక్కింది. 2025 టైమ్స్ లిస్ట్ లో లీడర్స్ కేటగిరీలో అమెరికా అధినేత ట్రంప్, బంగ్లా తాత్కాలిక సారథి యూనస్, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, టెస్లా సీఈవో మస్క్ తో పాటు మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్ భామ్, వెనెజులా ఐరన్ లేడీ మరియా కోరినా మచాడో ఉన్నారు. ఇంకా మార్వెల్ సిరీస్ ఫేం స్కార్లెట్ జాన్సన్, సింగర్ ఎడ్ షీరన్, నటి డెమీ మూర్, మాజీ టెన్నిస్ క్రీడాకారిణి సెరెనా విలియమ్స్, జిమ్నాస్ట్ సిమోన్ బైల్స్, ఫేస్ బుక్ సీఈవో మార్క్ జుకెర్‌బర్గ్ వంటి ప్రముఖులకు స్థానం లభించింది. గతేడాది ఇండియా నుంచి అలియా భట్, ఒలింపియన్ రెజ్లర్ సాక్షి మలిక్‌కు వంటి భారతీయులతో పాటు భారత సంతతికి చెందిన అనేక మందికి చోటు దక్కింది. ఈ సారి టైమ్స్ జాబితాలో ఒక్కరు కూడా లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

## ట్రంప్ దూకుడుకు కోర్టుల బ్రేకులు



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెలాయించిన వలస విధానాన్ని బోస్టన్ జిల్లా జడ్జి నిలిపివేశారు. అలాగే, ట్రంప్ సర్కారు చేపట్టిన ఫెడరల్ సంస్థల రద్దుపై కొలంబియా జిల్లా జడ్జి చెక్ పెట్టారు రెండో సారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చూపుతున్న దూకుడుకు అమెరికాలోని కోర్టులు బ్రేకులు వేస్తున్నాయి. వలస వచ్చినవారిని మూకుమ్మడిగా, వేగంగా వారి స్వదేశాలకు తిప్పిపంపేందుకు ట్రంప్ అమల్లోకి తెచ్చిన కొత్త పాలసీని నిలిపివేస్తూ అమెరికాలోని బోస్టన్ జిల్లా జడ్జి బ్రియాన్ మర్ఫీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణంగా అమెరికాలోని వలసదారులు తమకు స్వదేశాల్లో ప్రాణహాని ఉందని, తిరిగి వెళితే తీవ్రంగా హింసిస్తారనే ఆందోళన వ్యక్తం చేస్తే.. వెంటనే తిప్పిపంపేయరు. ఈ అంశాన్ని లోతుగా పరిశీలించి, వలసదారులు చెప్పినది సరైనదే అయితే అమెరికాలోనే ఉండనిస్తారు. లేకుంటే తిప్పిపంపుతారు. ఈ ప్రక్రియకు కొంత సమయం పడుతుంది. కానీ ట్రంప్ సర్కారు వేగంగా, మూకుమ్మడిగా వలసదారులను తిప్పిపంపేందుకు ఈ ప్రక్రియను పక్కనపెడుతూ కొత్త పాలసీని అమల్లోకి తెచ్చింది. దాని అమలును తాత్కాలికంగా నిలిపివేస్తూ బోస్టన్ జిల్లా జడ్జి సుమారు నెల రోజుల క్రితమే ఆదేశాలు ఇచ్చారు. కోర్టులో వేసిన పిటిషన్లను, వివిధ అంశాలను పరిశీలించి.. కోర్టులో విచారణ ముగిసేవరకు కొత్త పాలసీని నిలిపివేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ప్రభుత్వ ఖర్చు తగ్గించే క్రమంలో పలు ఫెడరల్ సంస్థల రద్దు, ఉద్యోగుల తొలగింపు దిశగా ట్రంప్ సర్కారు చేపట్టిన చర్యలకు మరో జిల్లా జడ్జి చెక్ పెట్టారు. 'వినియోగదారుల ఆర్థిక రక్షణ బ్యూరో (సీఎఫ్‌పీబీ)'ను రద్దు చేసి, అందులోని సుమారు 15 వందల మంది ఉద్యోగులను తొలగించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని కొలంబియా జిల్లా జడ్జి అమీ బెర్మన్ జాక్సన్ నిలిపివేశారు. ఈ బ్యూరోను కొనసాగించాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ ముగిసి, తీర్పు ఇచ్చేవరకు ఉద్యోగులెవరినీ తొలగించవద్దని ఆదేశించారు.



గాజులరామారం మెట్కాన్ గూడ లోని ది స్ప్రౌట్ స్కూల్ వార్షికోత్సవం వేడుకలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, నవాబ్ భాయ్, రామాచారి, శ్రీనివాస్, టింకు, స్కూల్ యాజమాన్యం తదితరులు

కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:

## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన దమ్మని శ్రావణ్ కుమార్



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతం కోసం అధిష్టానమిచ్చే కార్యక్రమాలు అన్ని తూచా తప్పకుండా నిర్వహిస్తామని, పార్టీ చేసే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ఆయనకు తెలిపారు. పార్టీకి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ వ్యక్తం చేశారు.

## గాంధీనగర్ అంగన్వాడి కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీ నగర్ లోని ఐసిడిఎస్ అంగన్వాడీ సెంటర్ లో శనివారం పోషకాహర వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక శ్రీమంతాలు, చిన్నారుల కు అక్షరాభ్యాసం, పిల్లలకు అందజేయ వలసిన పౌష్టికాహారాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ అధికారి ఆర్జెడి మోతి,సిపిడిఓ రేణుక, స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు జల్దా లక్ష్మి నాథ్, సూపెర్వైసోర్ జ్యోతి, ఎఎన్ఎం జగదీశ్వరి, అంగన్వాడీ టీచర్లు లలిత, నాగ లక్ష్మి, గ్యానేశ్వరి,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

### -ఘనంగా గుడ్ ఫ్రైడే ఈస్టర్ వేడుక



**పాలకుర్తి, ప్రజాజ్వాల:**
క్రీస్తు మరణించి పునరుద్ధానుడై లేచిన గుడ్ ఫ్రైడే ఈస్టర్ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గం సెక్రటరీ రెవరెండ్ ఆర్ ఆనందం అధ్యక్షతన నేషనల్ కౌన్సిల్ క్రిస్టియన్ నాయకత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో పాలకుర్తి మండల ప్రెసిడెంట్ యాకోబు ఇశ్రాయేలు, పాలకుర్తి మండల సెక్రెటరీ గుంసింగ్, రెవరెండ్ జి బోజెస్ బాబు, జి సుదర్శన్, డి భాస్కర్, లాజరస్ , మత్తయి, పాస్టర్ సుధాకర్ బ్రదర్ ఆనంద్ బ్రదర్ శ్రావణ్ కుమార్ సంతోష్ పీటర్ ఆండ్రూస్, పాస్టర్ అమ్మలు జీ ప్రేమ లత, సౌందర్య, సుజాత , స్వప్న 150 మందితో ర్యాలీ నిర్వహించారు. ఏసుప్రభు ప్రేమను ఆయనకు రక్షణ విలువను ఊరంతా చాటుతూ పిల్లలు యవ్వనస్తులు స్త్రీలు పురుషులు ఏసుప్రభు శాంతి మార్గాన్ని ఈ లోకంలో చాటి చెప్పాడని, ఆయన ద్వారా నీతి రాజ్యం ఉందని ఆయన ద్వారానే పరలోక రాజ్యము ఉందని ప్రేమ తగ్గింపు దీన మనస్సు పాపక్షమాపణ ఆయన సమాధి ఒక్కటే ఈ భూమ్మీద తేరవబడి ఆయన లేచి ఉన్నాడని వక్తలు ప్రసంగించారు.

# పేదల కడుపు నింపేందుకు సన్నబియ్యం పంపిణీ

-గరిబోళ్ల ఆరోగ్యం,ఆత్మగౌరవం పెంచిన కాంగ్రెస్ సర్కార్..
-పేదలకు పెద్ద దిక్కుగా దేశానికి మార్గదర్శిగా తెలంగాణ...
-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో
-ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం...
-కడుపు నిండా బువ్వ పెట్టిన రేవంత్ రెడ్డిని
-నిండు మనసుతో ఆశీర్వదించాలి -నీలం మధు ముదిరాజ్
-ముత్తంగిలో దళితుల ఇంట్లో రేషన్ బియ్యంతో భోజనం
-ఆప్యాయంగా భోజనం పెట్టిన దళిత సోదరుడు
-విఠల్ కుటుంబాని శాలువాతో సత్కరించిన నీలం మధు







**పటాన్ చెరు,ప్రజాజ్వాల:**
పేదింటి బిడ్డలు పస్తులుండకుండా ప్రతి పేదోడి కడుపు నింపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తంగిలో దళిత సోదరుడు సాదుల విఠల్ గారి ఇంట్లో రేషన్ సన్న బియ్యంతో వండిన భోజనం వారి కుటుంబసభ్యులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా సన్నబియ్యం పంపిణీ తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న పాలనపై వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి ఆ కుటుంబ సభ్యులతో పాటు చుట్టూ పక్కల ప్రజలు సానుకూలంగా సమాధానం చెప్పి ఇందిరమ్మ పాలన పట్ల సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం నీలం మధు మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ ద్వారా గరీబోళ్ల కడుపు నింపడంతో వారికి ఆరోగ్యంతో పాటు ఆత్మ గౌరవం పెరిగిందన్నారు. సన్నబియ్యం పంపిణీతో సంపన్నులు తినే ఆహారాన్ని పేదలకు సైతం అందిస్తున్నామన్నారు. గతంలో దొడ్డు బియ్యం పంపిణీతో అన్నం తినలేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడేవారని మరొకపక్క దొడ్డు బియ్యం పక్కదోవ పట్టి దళారుల దందాకు ఉపయోగపడేవన్నారు. అందుకే నిరంతరం పేదల సంక్షేమం అభివృద్ధి కోసం ఆలోచించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేద బిడ్డ కడుపు నింపాలనే తలంపుతో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పాలన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు పెద్దదిక్కుగా దేశానికి మార్గదర్శిగా నిలుస్తున్నాయని కొనియాడారు. అందుకు సన్న బియ్యం పంపిణీతో పాటు సబ్సిడీ ద్వారా 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్, పేదల ఇండ్లకు ఉచిత విద్యుత్ తో పాటు ఇందిరమ్మ ఇండ్లు, బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అంశాలను ఉదహరించారు. గత పది ఏళ్ల కేసీఆర్ పాలనలో దివాలా తీసిన తెలంగాణను ఒకవైపు గాడిలో పెడుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ సర్కార్ ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమం అందేలా పాలన కొనసాగిస్తుందన్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని విడతలవారీగా అమలు చేసే విధంగా సర్కార్ ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతుందన్నారు. నిరంతరం పేదోడి సంక్షేమం కోసం ఆలోచిస్తు కడుపునిండా బువ్వ పెట్టి, వారి ఆర్థిక అభ్యున్నతికి సంక్షేమ పథకాల అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి ప్రభాకర్ రెడ్డి, ముత్తంగి మాజీ ఎంపీటీసీ గడ్డ యాదయ్య, నాయకులు తూర్పు శ్రీను,అశోక్,సన్నీ యాదవ్,శంకర్, దశరథ్, వెంకటేష్,శ్రీను,ప్రవీణ్, కాళిదాస్, రాజు,బాలరాజు, శ్రీకాంత్,యాదయ్య,శ్రీ రామ్, సోమేష్,సత్యా నారాయణ, దత్తు, నందు, కార్యకర్తలు, విఠల్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన ఎవిఎం స్కూల్ వార్షిక వేడుకలు

-చిన్నారుల కేరింతలతో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు
-వైభవంగా చిన్నారుల గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ల ప్రదానోత్సవం
-ముఖ్య అతిథిగా పాల్గొన్న కరస్పాండెంట్ బోసాని బాలరాజు












**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
విశ్వ విద్యాలయంలో ఉన్నత విద్య పూర్తి చేసిన అనంతరం అందుకునే పట్టా తదుపరి జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించేందుకు ఏవిధంగా తోడ్పడుతుందో.. ప్రాథమిక విద్య ఒకటవ తరగతిలోకి అడుగు పెట్టడానికి ముందు ప్రీ ప్రైమరీ విద్యాభ్యాసం నర్సరీ, ఎల్ కేజీ, యుకెజి పూర్తి చేసిన చిన్నారులను ప్రోత్సహించడంలో భాగంగా గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించడం జరుగుతుందని ఎవిఎం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బోసాని బాలరాజు తెలిపారు. శనివారం గాజులరామారం డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ లోని ఎవిఎం ఉన్నత పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బుడిబుడి నడకల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నృత్య ప్రదర్శనలు చేసి చూపరులను అమితంగా ఆకట్టుకున్నారు. వివిధ రకాల వేషధారణ ప్రదర్శనలతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెప్పు పొందారు. విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ బోసాని బాలరాజు, ప్రధానోపాధ్యా యురాలు బోసాని అనూష గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ లను అందించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు పొందిన చిన్నారులను అభినందించారు.

# కూకట్ పల్లి జర్నలిస్టులకు అండగా వడ్డేపల్లి రాజేశ్వరరావు...

-జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం...
-తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత
-అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



**కూకట్ పల్లి, ప్రజాజ్వాల:**
నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం ఆయన నివాసం వద్ద జరిగిన వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని ఈరోజు వడ్డేపల్లి రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఆర్. కె.దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, శ్రీనివాస్ యాదవ్, రాము, కైలాష్, మహేందర్, సాగర్ రెడ్డి, ప్రవీణ్ ,రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# చిత్తశుద్ధి లేని ప్రజాప్రతినిధులు, నిర్లక్ష్య అధికారులు

**– ఆకుల సతీష్, -ఫాక్స్ సాగర్ నాలా పై స్టీల్ బ్రిడ్జి నిర్మాణం**

**-ఆగ్రహం వ్యక్తం చేసిన ఆకుల సతీష్, నల్ల జయశంకర్ గౌడ్**



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నుండి సుచిత్ర వెళ్లే పైప్‌లైన్ రోడ్‌లో, ఫాక్స్ సాగర్ నాలా పై స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి 2021%-%22లో 56కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారని, ఎస్ఆర్డిపి ప్రాజెక్టు ద్వారా ఈ బ్రిడ్జి నిర్మిస్తామని అప్పటి ప్రభుత్వం, ప్రస్తుత ఎమ్మెల్యే వివేకానంద హామీ ఇచ్చినప్పటికీ, నేటికి ఒక్క మట్టి గుండు కూడా ఎత్తలేదని ఆకుల సతీష్, నల్ల జయశంకర్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసమే ప్రజలను మోసం చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వానికి పాటు, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఈ విషయంలో చిత్తశుద్ధి లేదని ఆకుల సతీష్ తీవ్రంగా విమర్శించారు. బ్రిడ్జి నిర్మాణంపై అనేకమార్లు కుత్బుల్లాపూర్ సర్కిల్, జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్‌లో ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు చొరవ చూపలేదని ఆయన ఆరోపించారు.

**తక్షణ చర్యలు తీసుకోకపోతే జిహెచ్ఎంసి ఆఫీస్ ముట్టడి**

వెళ్తున్న వాహనదారులు ఉదయం, సాయంత్రం తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే నిధులు మంజూరై ఉన్న నేపథ్యంలో, ఏప్రిల్ నెలలో టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి, వేసవి కాలంలో పనులు ప్రారంభించాల్సిందిగా ఆకుల సతీష్, నల్ల జయశంకర్ డిమాండ్ చేశారు. తద్వారా వర్షాకాలానికి ముందు బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఏప్రిల్ నెలలో టెండర్లు ఖరారు చేయకపోతే, మే మొదటి వారం లో జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, చందు, అరుణ్ రావు, శ్యామ్ కిరణ్ రెడ్డి, ఎల్ల స్వామి, తేజ పాల్గొన్నారు.

# ఆడపిల్లలు కాదు.. ఆడ పులులు.. తెలంగాణలో మొదటి శివంగి టీమ్..!

**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**



నిర్మల్ జిల్లా పోలీసు వ్యవస్థలో మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రత్యేకతతో "టీం శివంగి" అనే పేరుతో ఒక మహిళా కమాండో స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలనే ధ్యేయంతో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. నిర్మల్ జిల్లా పోలీసు వ్యవస్థలో మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రత్యేకతతో "టీం శివంగి" అనే పేరుతో ఒక మహిళా కమాండో స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలనే ధ్యేయంతో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్ ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. ఈ టీమ్‌ను మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలన్న ఆశయంతో నిర్మల్ ఎస్పీ తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయం అన్నారు. ఇటీవల మామడ చిట్టడవిలో తప్పిపోయిన నలుగురు మహిళలను శివంగి టీమ్ ఎంత కృషి చేసి కనుగొన్నదీ, వారి చొరవ, ధైర్యసాహసాలు అభినందనీయమని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ విధంగా శివంగి టీమ్‌లను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలని సూచించారు. శిక్షణ కష్టం అనుకోకుండా, ఆసక్తితో చేయాలని మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ జిల్లాలో కూడా లేని విధంగా, మహిళలు పురుషులతో సమానంగా ముందుకు రావాలన్న సంకల్పంతో, ఎంపిక చేసిన మహిళలకు 45 రోజుల కఠోర శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ఈ శిక్షణ ద్వారా మహిళలకు ప్రత్యేక అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. దేశంలోని త్రివిధ దళాలలో ఉన్న స్పెషల్ కమాండో ఫోర్సులు, ఆర్మీ కమాండోలు, నేవీలో మార్కోస్, అలాగే ఎన్ఎస్జీ, ఎస్పీజీ వంటి అత్యుత్తమ బలగాలు, మన రాష్ట్రంలో గ్రేహౌండ్స్ బలగాలు పనిచేస్తున్నాయి. అయితే, ఇప్పటివరకు మహిళ కమాండోలు ఏ రాష్ట్రంలో లేరని ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వినూత్న ఆలోచనలతో 'టీం శివంగి'ని తయారు చేయడం జరిగిందని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల వెల్లడించారు. ఈ టీమ్‌కు అధునాతన ఆయుధాలపై శిక్షణ ఇచ్చారు. వాటిని వినూత్న రీతిలో వాడేలా తీర్చిదిద్దారు. తెలంగాణ పోలీసులలో అత్యాధునిక నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి, జిల్లా స్థాయిలో పరిచయం చేశారు. ఈ టీమ్‌ను పురుష పోలీసు కానిస్టేబుల్ స్థాయికి ధీటుగా తీర్చిదిద్దినట్టు ఆమె తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా మహిళలకు శారీరక దృఢత్వం పెంపొందించడమే కాకుండా, రన్నింగ్ రేసులు, వెర్టికల్ రోప్ క్లైంబింగ్, మనుగడ పద్ధతులు, యుద్ధ తంత్రాలు, పేలుడు పదార్థాల వినియోగం, అన్ని రకాల ఆయుధాలపై శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా ఆధునిక టెక్నాలజీతో కూడిన ఆయుధాలపై ఫైరింగ్, ఆయుధాల నిర్వహణ, ఫీల్డ్ సిగ్నల్స్, మ్యాప్ రీడింగ్, మ్యాప్ లేకుండా నావిగేషన్, ఆకస్మిక వ్యూహాలు రూపొందించడం, శత్రు కదలికలు అంచనా వేయడం, అడవిలో సంకేతాలను అర్థం చేసుకోవడం, నిఘా పద్ధతులు, ఆకస్మిక దాడులు, ఎదురు దాడులపై శిక్షణ అందించారు. అంతేకాకుండా, ఒక్కొక్కరిని ఒక్కో విభాగంలో నిపుణులుగా తీర్చిదిద్దారు. కొంతమందికి యుద్ధ తంత్రాలపై, మరికొంతమందికి ఫీల్డ్ సిగ్నల్స్, ఇంకొంతమందికి ఫైరింగ్, మరో వర్గానికి నిఘా వ్యవస్థలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. వీరందరినీ ఒక సమర్థవంతమైన స్పెషల్ టీమ్‌గా రూపొందించి, జిల్లా పోలీసు వ్యవస్థలోకి సమర్థంగా ప్రవేశపెట్టారు. ఈ ప్రయోగం ద్వారా మహిళా భద్రత, సామర్థ్యాలు, సమానతకు కొత్త దిశగా అడుగులు పడుతున్నారు. "టీం శివంగి" రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఆదర్శంగా నిలిచే అవకాశముంది.

# ముసుగులోని ముగ్గురు పిక్‌పాకెటర్‌లు కాదు.. కొత్తరకం దొంగలు.. ఏం చేశారో తెలిస్తే

**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**

వరంగల్ పోలీసులు, పెట్రోల్ బంక్ యాజమానులు కాస్త రిలాక్స్ అయ్యారు. గత నెల రోజుల నుంచి ఖాకీలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తూ.. పెట్రోల్ బంక్ యజమాలను పరుగులు పెట్టించిన డిఫరెంట్ దొంగలు అరెస్టు అయ్యారు. కారులో వచ్చి ఖతర్నాక్‌గా దోచుకుపోయిన ఆ ముఠా వద్ద నెంబర్ ప్లేట్ లేని ఓ కారు సీజ్ చేసి.. కొంత కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ జిల్లాలో కేవలం నెల రోజుల్లో 20కి పైగా పెట్రోల్ బంకులలో చోరీలు జరిగాయి. క్లాస్‌గా ఖరీదైన కారులో వచ్చి వెనుక క్యాన్లు పెట్టుకుని అందులో పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ చేయించుకున్నారు. కార్ ఫుల్ ట్యాంక్ చేయించుకొని ఆన్లైన్ పేమెంట్ చేస్తున్నామని నమ్మించి అక్కడి నుంచి ఎస్కేప్ అయ్యారు. ప్రతి బంకులో పదివేల రూపాయలకు పైగానే ఇంధనం ఫిల్లింగ్ చేయించుకున్నారు. బంక్ సిబ్బంది.. వాళ్ల వెంట పరుగులు పెట్టి కారును పట్టుకునే ప్రయత్నం చేసినా.. ఎక్కడా చిక్కకుండా ఎస్కేప్ పోయారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని దాదాపు 20కి పైగా బంకులలో ఈ ముఠా పెట్రోల్, డీజిల్ దోపిడీలకు పాల్పడ్డారు. పరకాల, నడికూడ, దామెర, రేగొండ, రాయపర్తి, జఫర్గడ్ మండలాల్లో ప్రధాన రహదారి పక్కన ఉన్న బంకులలో ఈ తరహా దోపిడీలో పాల్పడ్డారు. నెంబర్ ప్లేట్ లేని కారు వస్తుందంటేనే బంక్ సిబ్బంది వణికిపోయే పరిస్థితి ఏర్పడింది. రాత్రి సమయంలో బంకులోకి వచ్చి వెనక సీటులో రెండు క్యాన్లలో పెట్రోల్, డీజిల్ నింపుకునేవారు. అదే సమయంలో నెంబర్ ప్లేట్ లేని వారి కారులో కూడా ఇంధనం ఫుల్ టాంక్ చేయించుకుని ఫోన్ పే చేస్తున్నట్టుగా నటించి అక్కడి నుంచి పారిపోయారు. ఈ ముఠా దోపిడీలన్నీ సీసీ కెమెరాలలో రికార్డు అయ్యాయి. అవి చూసి ఆందోళన చెందడం తప్ప బంకు యజమానులు ఏమీ చేయలేకపోయారు. ఈ క్రమంలోనే ఈ ముఠాను పట్టుకోవడం కోసం అత్యంత చాకచక్యంగా వివరించిన పరకాల పోలీసులు ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు.

# ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ఖూనీ చేసింది

**-అందుకే ఇందిరా గాంధీ జైలు పాలైంది**

**-కనుచూపు మేరలో కాంగ్రెస్ గెలవదు, -ఎంపీ ఈటెల రాజేందర్**







**మేడ్చల్, ప్రజాజ్వాల:**

ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ఖూనీ చేసిందని అందుకే ఇందిరా గాంధీ జైలు పాలైందని, కనుచూపు మేరలో కాంగ్రెస్ గెలవదని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అందరికీ ఒకే ఓటు హక్కు కల్పించింది. పదవి కొనుక్కుంటే వచ్చేది కాదు, ప్రజల ఆత్మను ఆవిష్కరించి ఓటు వేస్తే వచ్చేది. పదవి ఎవరి తాత జాగీరు కాదు. రాజ్యాంగబద్ధమైనది. వన్ నేషన్, వన్ ఎలక్షన్ ఇప్పుడేదో కొత్తగా తీసుకువస్తున్న కార్యక్రమం కాదు. 1951, 57, 62, 67 నాలుగు సార్లు దేశంలో రాష్ట్రాలకుదేశానికి ఒకేసారి ఎన్నికలు జరిగాయి. కానీ స్వార్థం పెరగడం, దేశహితం లేకపోవడంతో రాష్ట్రాలు విడివిడిగా ఎన్నికలు నిర్వహించుకున్నాయి. ఆయారాం గయారాం మొదలైంది కాంగ్రెస్ హయాంలోనే. ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేసింది కాంగ్రెస్. కేరళ హర్యానా చరిత్ర మన కళ్లముందే ఉంది. కానీ దేశహితమే నా ఫిలాసఫీ అని పుట్టిన పార్టీ బీజేపీ. జనసంఘ్, జనతా పార్టీ, బీజేపీ ప్రజాస్వామ్య పరిరక్షణకోసం పుట్టాయి. వన్ నేషన్, వన్ ఎలక్షన్ విధానముండాలని 2019, 2023 ఎన్నికల మ్యానిఫెస్టులో పెట్టారు అనుకుంటున్నారు. కానీ 1980 లో బీజేపీ ఏర్పడ్డప్పుడే వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానం ఉండాలని చెప్పారు. భారత్ లోన్ కాదు ఇండోనేషియా, అమెరికా, స్విట్జర్ ల్యాండ్ అనేక దేశాల్లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానం అమల్లో ఉంది. కానీ మన దేశంలో గాడి తప్పింది. తెలంగాణలో 2019 లో ఎంపీ ఎమ్మెలే ఎనికలు ఒకేసారి జరగాలి కానీ కెసిఆర్ ఆరునెలల ముందే ఎన్నికలు జరిపించారు. ఇది చేసింది రాష్ట్ర, దేశ భవిష్యత్తు కోసం కాదు పార్టీలు గెలవడానికి చేసుకుంది. పవర్ మాంగర్స్ కోసం జరిగింది. ప్రజల కోసం చేసింది కాదు. ప్రజల హితం కోరే పార్టీలు ఇలా చేయవు. ఎమర్జెన్సీ తరువాత దేశమంతా నియంతకు వ్యతిరేకంగా ఓటు వేశారు అంటే దేశ ప్రజలు ఎంతలా ప్రజాస్వామ్యం కాంక్షిస్తారో అర్థం చేసుకోవచ్చు. ఇందిర ప్రభుత్వంను, ఎమర్జెన్సీ చీకటి అధ్యాయాన్ని, ప్రజాస్వామ్యం మీద పెట్టిన ఉక్కుపాదాన్ని కూకటి వేళ్ళతో పీకేసి పాతాళంలో పాతరవేశారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ ముందు అనేక సంస్కరణలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ కోసం, రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలగొట్టడానికి రాజ్యాంగ సవరణలు చేస్తే.. బీజేపీ ఒకటే దేశం ఒకటే చట్టం కోసం చేసింది. 370 ఆర్టికల్ రద్దు చేసి జమ్మూ కాశ్మీర్ ను దేశంలో అంతర్భాగం చేసింది. పెట్టుబడుల కోసం రేవంత్ దేశమంతా తిరిగుతున్నారు. కానీ పెట్టుబడులు వచ్చేది నరేంద్రమోదీ గారు అందిస్తున్న సురక్షిత పాలన వల్ల అని మర్చిపోవద్దు. పటిష్టవంతమైన నాయకత్వం వల్ల. 10 ఏళ్ల తరువాత కూడా మళ్లీ అధికారంలోకి వచ్చిన పార్టీ బీజేపీ. అప్పట్లో కాంగ్రెస్ మీద వ్యతిరేకతతో ఇతర పార్టీలకు ఓటు వేసేవారు కానీ ఇప్పుడు మోడీగారు, బీజేపీ మళ్లీ రావాలని ఓటు వేశారు. అలవికాని హామీలు ఇవ్వలేదు. దేశం సురక్షత కోసం ఓటు వేశారు అది బీజేపీ అంటే. బీజేపీ అజేయమైన శక్తి. మూడో సారి ప్రధాని అయిన ఘనత నెహ్రూ తరువాత మోదీకే దక్కింది. నేను మొదటిసారి ఎంపీ అయిన.. పార్లమెంట్ ప్రొసీడింగ్ చూసిన.. ప్రధాని మాట్లాడుతున్నంత సేపు గుంపు కట్టుకొని పద్ధతి లేకుండా, సంస్కారం లేకుండా, గౌరవం మర్యాద లేకుండా పొలిటికల్ లీడర్ అనే గౌరవం లేకుండా ప్రవర్తించారు. అయినా మోడీ అసహ్యంచుకోలేదు పైగా మంచినీళ్లు ఇచ్చి ఇంకా గట్టిగా అరవండి అని చెప్పారు, అది ఆయన గొప్పతనం. స్పీకర్ వాళ్ళని బయటికి వెళ్లగొట్టలేదు. 2024 లో తక్కువ సీట్లు ఇచ్చాం ఈ పొరపాటు చేయొద్దనీ ప్రజలు అనుకుంటున్నారు కాబట్టే హర్యానా, మహారాష్ట్ర, డిల్లీ లో బీజేపీ గెలిపించారు. జుగుప్సాకరం అయిన వారి ఎజెండామీద దేశ ప్రజలకు హేయభావన కలిగింది. కనుచూపు మేరలో యుపిఎ మీద విశ్వాసం రాదు. కాంగ్రెస్ వారు చేతిలో రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్నారు.. వారికి నిజంగా రాజ్యాంగం మీద గౌరవం ఉంటే రాజ్యాంగ ప్రధాత అంబేద్కర్ గారిని అవమానించే వారు కాదు. ఒక రత్నాన్ని, దేశ ఆశాకిరణాన్ని దగ్గరుండి ఓడించిన వారు జవహార్ లాల్ నెహ్రూ. రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ఎమర్జెన్సీ తెచ్చింది కాంగ్రెస్ అయితే ఆనాడు జైళ్లలో మగ్గింది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, వాజిపేయి, అద్వానీ. రాజ్యాంగాన్ని ప్రస్తావించే నైతికహక్కు కాంగ్రెస్ కి లేదు. మోదీ , బీజేపి వచ్చింది రాజకీయాలకోసం కాదు, ప్రజలకోసం. చరిత్ర గుర్తుపెట్టుకునే పనుచేయాలి తప్ప ప్రజలు అసహ్యించుకొనే పని చేయవద్దు. జాతి గుర్తుపెట్టుకొనే పనిచేయాలి. మహిళలకు 33 % రిజర్వేషన్ ఇచ్చింది బీజేపీ. వన్ నేషన్ వన్ ఎలక్షన్ చేయాలనుకుంటే ఆపే శక్తి ఎవరికీ లేదు. మంచి కోసం చేసే పనికి సపోర్ట్ చేయకపోతే ఎలిమినేట్ అవుతారని హెచ్చరిస్తున్నాం. దేశ విచ్ఛిన్నానికి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టే భాద్యత ప్రజలమీద ఉంది. ప్రజలు విజ్ఞులు, ఎవరిని గెలిపించాలో తెలుసు. ప్రజలు బియ్యం పెన్షన్ కంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఉన్నారా లేరా అని చూస్తారు. అహంకారం, దోపిడీకి ఓటు వేయరు. అంతిమ విజయం ప్రజాస్వామ్యానిదే. దేశంలో 400 సార్లు ఎన్నికలు జరిగాయి. వన్ నేషన్ వన్ ఎలక్షన్ కి అందరూ మద్దతు ఇవ్వాలని కోరుకుంటున్న అని ప్రసంగించారు ఈటల రాజేందర్. మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రగతినగర్ లో జరిగిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, ఐఆర్ఎస్ చీఫ్ కమీషనర్ ( రిటైర్డ్) వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు మాధవి, జయశ్రీ, మాజీ శాసనసభ్యులు సుభాష్ రెడ్డి, కాంతారావు, వేణుగోపాల్ రెడ్డి, గిరివర్ధన్ రెడ్డి, దివాకర్, విఘ్నేశ్వర చారి, ప్రసన్న, పట్నాయక్, కార్పొరేటర్లు శేషగిరి, మహేందర్, విజయలక్ష్మి, సుబ్బారావు, నరేంద్ర, ప్రసాద్, భిక్షపతి తదితరులు హాజరయ్యారు.

# కెటిఆర్ కాలనీ పార్క్ సందర్శించిన కమిషనర్, కొలన్ శ్రీనివాస్ రెడ్డి

**-త్వరలో పార్క్‌లో వసతులు కల్పిస్తామని హామీ**







**నిజాంపేట్, ప్రజాజ్వాల:**

కొలను తులసీ రెడ్డి కాలనీలోని పార్క్ లో మౌలిక వసతులు కల్పించాలని సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి కోరారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్, కొలన్ తులసీ రెడ్డి కాలనీ వ్యవస్థాపకులు కొలన్ శ్రీనివాసరెడ్డిలు శుక్రవారం కొలన్ తులసీ రెడ్డి కాలనీ పార్క్ ను సందర్శించారు. పార్క్ లో కావాల్సిన వసతులు గురించి, కాలనీలో రోడ్ల గురించి వివరించి వెంటనే అభివృద్ధి పనులు చేపట్టవలసిందిగా స్థానికులు వారిని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్వరమే పార్క్ లో అత్యవసరమైన వాకింగ్ ట్రాక్ ను పునరుద్ధరణ చేపడతామని, అలానే వాలీబాల్ కోర్టులేక ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులకు ఆడుకునేందుకు అనువైన స్థలం చూసి కోర్టు రెడీ చేయాలని, అలానే మన కాలనీలో పిల్లలకు ముఖ్యంగా మహిళలకు ఉపయోగపడే బస్తీ ధవాఖానాను ఏర్పాటు చేయాలని, ఎంట్రన్స్ లో గల ఓపెన్ జిమ్ వద్ద లైటింగ్ లేక చీకటిగా ఉందని అక్కడ లైట్లు ఏర్పాటు చేయాలని అలాగే నిరుపయోగంగా ఉన్న వాష్ రూమ్స్ కు నీటి సప్లై పార్క్ లోకి ఒక మంజీర వాటర్ కనెక్షన్ ఇవ్వాలని ప్రజలకు కాలనీవాసులకు అవసరమైన ఈ వసతులను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధించిన అధికారులకు ఆదేశించారు. అడగంగానే సమస్యలను తీర్చటానికి ముందుకు వచ్చిన కమీషనర్, కొలన్ శ్రీనివాసరెడ్డిలకి అందుబాటులో ఉన్న కాలనీ వాసులు, సీనియర్ సిటిజన్స్ ధన్యవాదములు తెలిపారు. వాకింగ్ ట్రాక్, వాలీబాల్ కోర్ట్ కావాలని ఈ ప్రభుత్వం ఏర్పడగానే నాదగ్గరకు వచ్చి విన్నవించుకున్నారని వారికి మంచిపనులు తప్పక చేయిస్తానని హామీ ఇచ్చానని కొద్దిగా లేట్ అయినా గతంలో లా కాకుండా మీ కోరిక మేరకు అందరికీ ఉపయోగపడేలా ఈ ప్రభుత్వంలో కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాలతో కమీషనర్ సహకారంతో పనులు పూర్తి చేయిస్తానని మరోసారి హామీ ఇస్తున్నా అని కొలన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏలూరి సత్య (నాని), కాలనీ ప్రెసిడెంట్ కోయన రామకృష్ణ, సీనియర్ సిటిజన్స్ కృష్ణారెడ్డి, దుర్గాప్రసాద్, లక్ష్మణరావు, సీనియర్ సిటిజన్స్ మెంబర్ లక్ష్మణరావులు, కొలన్ తులసీ రెడ్డి కాలనీ పార్క్ అసోసియేషన్ సభ్యులు సుధీర్ వర్మ, కాకర్ల ధర్మతేజ, గోపికృష్ణ, బ్రహ్మారెడ్డి, పలువురు కాలనీ వాసులు పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగా పక్కన కాలనీ బాలాజిహిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మి చిరంజీవి, సభ్యులు మౌళేశ్వరరావు, అక్బర్, సతీష్ బాబు, సరేష్, శివప్రసాదు, హరి తదితరులు విచ్చేసి తమ కాలనీ నుంచి ఇందిరమ్మ ఇళ్ళ వరకు జరిగిన హైడ్రా కూల్చివేతల వల్ల రోడ్డుకి అడ్డంగా పడిన చెత్తను తొలిగించి వాహనదారుల ఇబ్బందులను తీర్చాలని కమీషనర్, కొలన్ శ్రీనివాస్ రెడ్డిలకు వినతీ పత్రం అందచేశారు.

# క్రికెట్ అంటే అభిమానం ఉండాలి.. మరీ ఇంతలానా.. ఏకంగా పెళ్లి వేడుకలో..!

క్రికెట్ అంటే ఇష్టపడని వారు ఉండరు. అందులో మన దేశంలో క్రేజ్ ఎక్కువ. ఇపుడు ఐపీఎల్ సీజన్ నడుస్తోంది. క్రికెట్ అభిమానులకు పండుగే. ఇపుడు పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. ఎక్కడ చూసినా సందడే కనిపిస్తోంది. అయితే పెళ్లికి హాజరైతే, ఐపీఎల్ మ్యాచ్ మిస్ అవుతాం కదా.. ఎలా..? అందుకే ఓ నూతన జంట వినూత్న ఆలోచన చేసింది. క్రికెట్ అంటే ఇష్టపడని వారు ఉండరు. అందులో మన దేశంలో క్రేజ్ ఎక్కువ. ఇపుడు ఐపీఎల్ సీజన్ నడుస్తోంది. క్రికెట్ అభిమానులకు పండుగే. ఇపుడు పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. ఎక్కడ చూసినా సందడే కనిపిస్తోంది. అయితే పెళ్లికి హాజరైతే, ఐపీఎల్ మ్యాచ్ మిస్ అవుతాం కదా.. ఎలా..? అందుకే ఓ నూతన జంట వినూత్న ఆలోచన చేసింది. తమ పెళ్లి జరుగుతున్న వేదికలోనే క్రికెట్ మ్యాచ్ వీక్షించేలా స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో మాధవరావు, సంధ్య దంపతుల పెళ్లి వేడుకల్లో మండపం పక్కనే స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఐపీఎల్ సూపర్ ఓవర్ మ్యాచ్ అతిథులకు అంతులేని ఆనందాన్ని ఇచ్చింది. ఐపీఎల్ సీజన్‌లో వివాహాలు జరుపుకోవాలంటే అతిథులకు ఐపీఎల్ మ్యాచ్‌లో ప్రత్యక్ష వీక్షణ సదుపాయాన్ని కల్పించాలని భావించారు నూతన దంపతులు. వివాహ మండపానికి పక్కనే పెద్ద స్క్రీన్ పై ఐపీఎల్ మ్యాచ్ ప్రసారాన్ని ఏర్పాటు చేశారు. పెళ్లికి వచ్చిన అతిథులు వివాహాన్ని చూస్తూనే రసవత్తరంగా జరిగిన ఢిల్లీ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ సూపర్ ఓవర్ మ్యాచ్ ని తిలకించి ఆనందాన్ని పొందారు. అసలే క్రికెట్‌పై పిచ్చి ఉన్న యువత తమ అభిమాన టీం ఆటగాళ్ల ఆటను చూసి కేరింతలు కొడుతూ ఆద్యంతం ఆస్వాదించారు. వివాహం జరుపుకున్న దంపతులు కూడా అతిథులకు మంచి ఆనందాన్ని, వినోదాన్ని పంచామని తమ వివాహం కలకాలం అతిథులకు తమకు సూపర్ ఓవర్ తో గుర్తుండిపోతుందని తెగ సంబర పడిపోతున్నారు.

# కోహ్లీ దోస్తును ట్రోల్ చేస్తున్న రాహుల్! మెంటర్ అంటే ఇలా ఉండాలి అంటూ! వీడియో వైరల్

ఐపీఎల్ 2025లో డీసీ జట్టు అగ్రస్థానంలో నిలుస్తూ అద్భుతంగా రాణిస్తోంది. కెఎల్ రాహుల్, పీటర్సన్‌పై చేసిన సరదా వ్యాఖ్యలతో జట్టులో ఉన్న స్నేహబంధం, రిలాక్స్‌డ్ వాతావరణం వెల్లడైంది. మిచెల్ స్టార్క్ డెత్ ఓవర్లలో బౌలింగ్‌తో జట్టుకు కీలక విజయాలను అందించాడు. డీసీ ఆటగాళ్ల ఐక్యత, ఫామ్, ఉత్సాహం ప్లేఆఫ్స్‌లో విజయవంతమైన ప్రయాణానికి బలం ఇస్తున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు అద్భుతమైన ఆటతీరు ప్రదర్శిస్తూ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. ఆరు మ్యాచ్‌ల్లో ఐదు విజయాలు సాధించిన డీసీ, అన్ని విభాగాల్లోనూ తమ ఆధిపత్యాన్ని చాటింది. అక్షర్ పటేల్ నేతృత్వంలో జట్టు గెలుపు మార్గంలో దూసుకుపోతుండగా, ఆటగాళ్ల మధ్య ఉన్న స్నేహబంధం, సరదా వాతావరణం కూడా విజయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. ఇటీవలి ప్రాక్టీస్ సెషన్‌లో కెఎల్ రాహుల్ తన జట్టు మెంటర్ కెవిన్ పీటర్సన్‌ను హాస్యంగా ఎగతాళి చేయడం అందరినీ నవ్వుల పరంపరలోకి తీసుకెళ్లింది. శుభ్‌మాన్ గిల్ పీటర్సన్‌ను మెంటర్ పాత్ర గురించి అడిగినప్పుడు, రాహుల్ జోకుగా “మెంటర్ అంటే సీజన్ మధ్యలో మాల్దీవులకు రెండు వారాల టూర్ వెళ్లే వ్యక్తి” అని వ్యాఖ్యానించగా, పీటర్సన్‌తో సహా అక్కడ ఉన్నవారంతా ఆశ్చర్యంతో నవ్వుకున్నారు. ఏప్రిల్ 5న చెన్నైపై గెలుపు తర్వాత పీటర్సన్ మాల్దీవులకు వెళ్లిపోవడం, ఏప్రిల్ 10న జరిగిన ఆర్సీబీ మ్యాచ్‌కు హాజరుకాకపోవడం, ఆ సమయంలో రాహుల్ చేసిన వ్యాఖ్యకు నేపథ్యంగా నిలిచింది. ఈ సరదా సంభాషణను డీసీ జట్టు అధికారిక సోషల్ మీడియా ఖాతా షేర్ చేస్తూ, “ధన్యవాదాలు %ఖూ%, ఇప్పుడు మెంటర్ ఏం చేస్తాడో తెలుసు” అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇటువంటి సరదా ఘట్టాలు జట్టు మధ్య ఐక్యతను, మైత్రీని చూపిస్తుండగా, ఆటగాళ్ల ఆటతీరు, ఫామ్ పైన దాని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్‌పై సూపర్ ఓవర్‌లో విజయం సాధించిన అనంతరం, డీసీ శిబిరంలో ఉత్సాహం మరింత పెరిగింది. డెత్ బౌలింగ్‌తో మూడు ఓవర్లలో యార్కర్లు వేస్తూ కీలక విజయాన్ని అందించాడు.




# సూపర్ క్యాచ్ పట్టిన ఈ క్రికెటర్ ఎవరో గుర్తుపడితే!

## మిమ్మల్ని మించిన క్రికెట్ ఫ్యాన్ లేనంటే..

పాకిస్తాన్ సూపర్ లీగ్ లో అమీర్ జమాల్ అనే క్రికెటర్ అద్భుతమైన క్యాచ్ పట్టుకున్నాడు. విరాట్ కోహ్లీని తలపించే ఈ క్యాచ్ కరాచీ కింగ్స్ మరియు క్వెట్టా గ్లాడియేటర్స్ మ్యాచ్ లో జరిగింది. తన అద్భుతమైన ఫీల్డింగ్ తో అతను అందరినీ ఆశ్చర్యపరిచాడు. క్రికెట్‌లో ఎంతో మంది ఆటగాళ్లు క్యాచ్‌లు పడుతుంటారు. కొంతమంది మంచి ఫీల్డర్లు ఉంటారు.. వాళ్లు అసాధ్యం అనుకున్న క్యాచ్‌లను కూడా అద్భుతంగా అందుకుంటూ.. వావ్ అనిపిస్తారు. అలాంటి ఫీల్డర్లను వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండియా, సౌతాఫ్రికా ఆటగాళ్లు మంచి ఫీల్డింగ్ చేస్తారనే పేరుంది. అలాగే పాకిస్థాన్ టీమ్ అంటే చాలా ఫీల్డింగ్‌తో వాళ్లు ఏంటి సంబంధం అన్నట్లు జోకులు పేలుతాయి. పాపం.. వాళ్ల ఫీల్డింగ్ సాండెడ్స్ ఎప్పుడూ వీక్‌గానే ఉంటాయి. కానీ, అలాంటి పాకిస్థాన్‌లో ఓ ఆటగాడు కళ్లు చెదిరే క్యాచ్ అందుకున్నాడు. చూస్తుంటే.. ఆ క్యాచ్ అందుకుంది మన కింగ్ కోహ్లీ అనిపిస్తుంది కదు. కానీ, అతను విరాట్ కోహ్లీ కాదు. అమీర్ జమాల్ అని ఓ పాకిస్థాన్ క్రికెటర్. పాక్ తరఫున 8 టెస్టులు, 3 వన్డేలు ఆడాడు. ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో కరాజీ కింగ్స్ తరఫున ఆడుతూ.. ఈ అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. కరాచీ కింగ్స్ వర్సెస్ క్వెట్టా గ్లాడియేటర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో గ్లాడియేటర్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో ఆ జట్టు ఆటగాడు రిలీ రోసోవ్ గాల్లోకి ఆడిన షాట్.. అద్భుతంగా ముందుకు డైవ్ చేస్తూ పట్టుకున్నాడు. నిజం చెప్పండి.. మీరు కరెక్ట్ ఆన్సర్ చెప్పలేదు కదా.. ఒక వెళ్ల ఎవరైనా నిజాయితీగా ఫీల్డర్ కరెక్ట్‌గా పేరు చెప్పి ఉంటే మీరే సూపర్ క్రికెట్ ఫ్యాన్. నిజం చెప్పాలంటే.. క్యాచ్ పడుతున్న సమయంలో ఒక యాంగిల్‌లో అతను కోహ్లీని కనిపిస్తున్నాడు కదా.



# కుంగిపోయిన రాజస్థాన్ కు మరో షాక్!

## LSGలోకి అడుగుపెట్టిన డేంజరస్ పేసర్!



2025లో లక్నో సూపర్ జెయింట్స్‌కు మయాంక్ యాదవ్ తిరిగి రావడం పెద్ద బలంగా మారింది. గాయాల నుంచి కోలుకున్న మయాంక్ జట్టుతో మళ్లీ కలిశాడు, అభిమానుల్లో ఆశలు నింపాడు. అతని వేగం, అగ్రెషన్‌తో బ్యాటింగ్ లైనప్‌కు ఇది పెద్ద సవాలవుతుంది. ఈ రాత్రి మ్యాచ్‌లో మయాంక్ బరిలోకి దిగుతాడా అనే ఉత్కంఠ కొనసాగుతోంది. ఐపీఎల్ 2025లో ఈరోజు జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో జరగనున్న హై-వోల్టేజ్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ , లక్నో సూపర్ జెయింట్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ %ఞూ% 2025 సీజన్‌లో 36వ గ్రూప్ స్టేజ్ పోరు కావడంతో ఇరు జట్లకూ ఎంతో కీలకంగా మారింది. రిషబ్ పంత్ నేతృత్వంలోని లక్నో ఇప్పటికే ఏడు మ్యాచ్‌లలో నాలుగు విజయాలు సాధించి మంచి ఫామ్‌లో ఉంది. కాగా, ఈ మ్యాచ్‌కు ముందు %బూ+% కు ఒక భారీ బూస్ట్ లభించింది. గాయాలతో చాలా కాలంగా బరిలోకి దిగని మయాంక్ యాదవ్ చివరికి జట్టుతో మళ్లీ కలిశాడు, తద్వారా అభిమానుల్లో అంచనాలు పెరిగాయి.

భారత యువ పేసర్ మయాంక్ యాదవ్ 2025 ప్రారంభంలో వెన్ను గాయంతో బాధపడుతూ పలు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఆ గాయం నుంచి కొంతవరకు కోలుకున్న తర్వాత, అతను మళ్లీ కాలి బొటనవేలి గాయంతో పోరాడాల్సి వచ్చింది. దీని వల్ల అతని %ఞూ%లోకి తిరిగి ప్రవేశం మరింత ఆలస్యం అయింది. అయితే, బెంగళూరులోని %దీజజ×% సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో సమగ్ర పునరావాసం తర్వాత అతను పూర్తి స్థాయి ఫిట్‌నెస్‌ను సాధించాడు. దాంతో పాటు, తన ఫిట్‌నెస్ టెస్టుల్లో విజయవంతం కావడంతో 2025లో పాల్గొనడానికి అతడికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ వారం ప్రారంభంలో మయాంక్ యాదవ్ జట్టుతో మళ్లీ చేరి సహచరులతో కలిసి శిక్షణ ప్రారంభించాడు. సూపర్ జెయింట్స్ సోషల్ మీడియా విడుదల చేసిన వీడియోల్లో అతను మళ్లీ బౌలింగ్ చేస్తూ తన పేస్, లైన్-లెంగ్త్‌లను మెరుగుపరుచుకుంటూ కనిపించాడు. ఇది చూసిన అభిమానులు అతను పై జరిగే కీలక పోరులో ప్లేయింగ్ ఉంటాడని ఆశించుతున్నారు. జట్టులోకి మయాంక్ ప్రవేశిస్తే, అతని స్థానంలో ఇప్పటికే ఉన్న పేసర్లలో ఒకరిని తొలగించే అవకాశం ఉంది. ప్రస్తుతం శార్దూల్ ఠాకూర్, ఆకాశ్ దీప్, అవేష్ ఖాన్ వంటి పేసర్లు మయాంక్ గైర్హాజరీలో పేస్ యాటాక్‌ను ముందుండి నడిపిస్తున్నారు. అయితే, మయాంక్ యాదవ్ టీమ్‌లోకి తిరిగి వస్తే, అతని వేగం, అగ్రెషన్ కారణంగా జట్టు ఒక బౌలర్‌ను తప్పించడం అనివార్యం. ఇందులో ఆకాశ్ దీప్ లేదా అవేష్ ఖాన్ ఇద్దరిలో ఒకరిని బయటకు నెట్టే అవకాశముంది, ఎందుకంటే శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ కీలకంగా మారుతున్నాడు. మొత్తంగా, మయాంక్ యాదవ్ తిరిగి రావడం లక్నో సూపర్ జెయింట్స్‌కు భారీ బలం కలిగించనుంది. అతని వేగం, వైవిధ్యం జట్టుకు ఆఖరి ఓవర్లలో కీలకమైన ఆయుధంగా మారుతుందని అంచనా. మయాంక్ యాదవ్ ఇప్పటికే తన వేగంతో ఆకట్టుకున్న విషయం తెలిసిందే. అతను జట్టులో ఉంటే, %==% బ్యాటింగ్ లైనప్‌కు ఇది ఒక పెద్ద సవాలుగా మారనుంది. మరి ఈ రాత్రి అతను బరిలోకి దిగుతాడా లేదా అనేది అభిమానుల్లో ఆసక్తిగా మారింది.

# 4,4,4,4,4,4.. రెడ్‌బుల్ ఏసొచ్చి రంకెలేశాడు.. 20 ఫోర్లు, 5 సిక్సర్లతో ఊహకందని ఊచకోత.. ఎవరంటే.?



ఈ ప్లేయర్‌ను ఐపీఎల్ వద్దంది.. మిగిలిన ఫ్రాంచైజీ లీగ్‌లు మాత్రం ముద్దని అక్కున చేర్చుకున్నాయి. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎక్కువ అవకాశాలు రాకపోయినా.. టీ20లలో రెడ్ బుల్ తాగి మరీ రచ్చ చేస్తున్నాడు. మరి ఆ ప్లేయర్ ఎవరో ఇప్పుడు తెలుసుకుందామా మరి.? పాకిస్తాన్ క్రికెట్ లీగ్‌లో ఇంగ్లాండ్ క్రికెటర్ జేమ్స్ విన్స్ పరుగుల వరద పారిస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో సరైన అవకాశాలు దక్కించుకోలేకపోయిన ఈ క్రికెటర్.. ఫ్రాంచైజీ క్రికెట్‌లో తనదైన ముద్ర వేస్తున్నాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, అబుదాబీ, బంగ్లాదేశ్ టీ20 లీగ్‌లలో ఆడుతోన్న విన్స్.. పాకిస్తాన్ క్రికెట్ లీగ్‌లో కరాచీ కింగ్స్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ప్రస్తుతం పీఎస్ఎల్ టోర్నీ జరుగుతోంది. ఇందులో కరాచీ కింగ్స్ ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లు ఆడగా.. అందులో ఒకదానిలో ఓడిపోయి.. రెండు మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఇక ఈ రెండు విజయాల్లోనూ జేమ్స్ విన్స్ కీలక పాత్ర పోషించాడు. ముల్తాన్ సుల్తాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో జేమ్స్ విన్స్ కిర్రాక్ సెంచరీ(101)తో అదరగొట్టగా.. క్వాట్టా గ్లాడియేటర్స్‌తో మ్యాచ్‌లో 70 పరుగులతో రాణించాడు. ఇక అత్యధిక రన్‌స్కోరర్‌లో రెండో స్థానంలో నిలిచాడు జేమ్స్ విన్స్.. మొత్తంగా 3 మ్యాచ్‌లలో 20 ఫోర్లు, 5 సిక్సర్లతో 171 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో జేమ్స్ విన్స్‌ను ఏ జట్టు కొనుగోలు చేయలేదు. కానీ ఇతర ఫ్రాంచైజీ లీగ్‌లలో మాత్రం జేమ్స్ విన్స్ తన సత్తా చాటుతున్నాడు. వరుసగా అద్భుత పెర్ఫార్మన్స్‌లు చేస్తూ.. తమ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కాగా, ఈ ఏడాది జేమ్స్ విన్స్‌ను కరాచీ కింగ్స్ 1,04,866 డాలర్లకు కొనుగోలు చేసింది.

# వరదా వాళ్ళని ప్లే ఆఫ్స్‌కి చేరకుండా ఆపు! ఒక వేళా వస్తే టైటిల్ కొట్టకుండా ఎవరూ ఆపలేరు!





ఐపీఎల్ 2025 సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు ఫామ్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు, ఆర్‌సీబీ ప్లే ఆఫ్స్‌కి చేరితే ఈసారి టైటిల్ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డాడు. అయితే, తాము హోమ్ గ్రౌండ్ అయిన బెంగళూరులో విజయాలు సాధించకపోతే ఆర్‌సీబీకి ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కడం కష్టమేనని కూడా పేర్కొన్నాడు. ఈ సీజన్‌లో ప్రత్యర్థి వేదికలపై శక్తివంతంగా ఆడుతున్న ఆర్‌సీబీ, సొంతగడ్డపై మాత్రం నిరాశపరిచే ప్రదర్శన చేస్తోంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓటమిపాలవడం దీనికి నిదర్శనం. ఈ రికార్డు మేరకు ఐపీఎల్ చరిత్రలోనే హోమ్ గ్రౌండ్‌లో అత్యధిక పరాజయాలు చవిచూసిన మొదటి జట్టుగా ఆర్‌సీబీ చెత్త రికార్డును సొంతం చేసుకుంది. ఇప్పటివరకు చిన్నస్వామి స్టేడియంలో ఆర్‌సీబీ 46 మ్యాచ్‌లు ఓడింది. ఇటీవల పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా 5 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. ఈ క్రమంలో ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో నిర్వహించిన చర్చా కార్యక్రమంలో చతేశ్వర్ పుజారాతో కలిసి పాల్గొన్న అంబటి రాయుడు, ఆర్‌సీబీ హోమ్ ఫామ్‌పై స్పందించాడు. హోస్ట్ అడిగిన “హోమ్ గ్రౌండ్‌లో వరుస ఓటములు ఆర్‌సీబీ ప్లే ఆఫ్స్ అవకాశాలను దెబ్బతీస్తాయా?” అనే ప్రశ్నకు పుజారా తేలికగా ‘అలా ఏం జరగదు, ఆర్‌సీబీ తప్పుల్ని సరిదిద్దుకుంటుంది’ అని స్పందించినా, రాయుడు మాత్రం గట్టిగా వ్యతిరేకాభిప్రాయం వ్యక్తం చేశాడు. హోమ్ మ్యాచులు గెలవకపోతే ప్లే ఆఫ్స్ చేరడం కష్టమేనని స్పష్టంగా పేర్కొన్నాడు. ఎందుకంటే ప్రతిసారీ ప్రత్యర్థుల మైదానాల్లో గెలవడం సాధ్యం కాదని, ఆయా జట్లు కూడా మెరుగైన ప్రదర్శనతో బరిలోకి దిగుతున్నాయని అంబటి వివరించాడు. అయితే, ఒకవేళ ఆర్‌సీబీ ప్లే ఆఫ్స్‌కు చేరినట్లయితే మాత్రం టైటిల్ గెలిచే అవకాశాలు పుష్కలంగా ఉంటాయని అన్నాడు. ఆ మ్యాచ్‌లు హైదరాబాద్, కోల్‌కతా వంటి న్యూట్రల్ వేదికల్లో జరుగుతాయని, ఇది ఆర్‌సీబీకి సానుకూలంగా మారవచ్చని విశ్లేషించాడు. దీంతో రాయుడి మాటలు ఆర్‌సీబీ అభిమానుల్లో కొత్త ఆశలు నింపినట్టయ్యాయి.




గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఐపీఎల్‌లో 100 కోట్లకు పైగా సంపాదించినప్పటికీ, అతని ప్రదర్శన నిరాశపరిచింది. పంజాబ్ కింగ్స్, వంటి జట్లు అతనిపై పెట్టుబడి పెట్టి వెనక్కి తగ్గాయి. అతని అస్థిరత, అంచనాలకు తగ్గట్టు ఆడకపోవడం వల్ల అతనికి భవిష్యత్తులో ఐపీఎల్‌లో స్థానం ఉండదని అనిపిస్తుంది. ఐపీఎల్ అంటేనే ఆటగాళ్లపై కనకవర్షం కురిపించే మనీ రిచ్ లీగ్. ప్రపంచంలోని ప్రతీ క్రికెటర్ కూడా ఐపీఎల్‌లో ఆడాలని కలలు కంటూ ఉంటారు. ఈ మెగా లీగ్‌లో ఆడేందుకు దేశాల పౌరసత్వం మార్చుకున్న ప్లేయర్లు కూడా ఉన్నారంటూ అతిశయోక్తి కాదు. ఐపీఎల్‌కు ఉన్న క్రేజ్, ఇక్కడ వచ్చే డబ్బు అలాంటిది. ప్రపంచంలోనే బిగ్గెస్ట్, రిచెస్ట్ టీ20 క్రికెట్ లీగ్.. ఈ ఇండియన్ ప్రీమియర్ లీగ్. ఇలాంటి ఓ లీగ్‌ను దాదాపు 14 ఏళ్లుగా ఓ ఆటగాడు దారుణంగా మోసం చేస్తున్నాడు. ఆ ప్లేయర్ మరెవరో కాదు.. ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్. అంతర్జాతీయ క్రికెట్‌లో అతను ఆడే ఆటను చూసి.. ఐపీఎల్ మెగా వేలంలో అతనిపై కోట్ల వర్షం కురిపిస్తుంటాయి ఫ్రాంచైజీలు. కానీ, తీరా గ్రౌండ్‌లోకి దిగిన తర్వాత.. ఇతనికా అన్ని కోట్లు ఇచ్చి కొన్నది..? అని క్రికెట్ అభిమానులు షాక్ అయ్యేలా చేస్తుంటాడు. ఎప్పుడో అమాసపున్నామికి ఒక్క పెద్ద స్కోర్ కొడుతుంటాడు తప్పితే.. తనపై ఫ్రాంచైజ్ పెట్టుకున్న నమ్మకాన్ని ఎప్పుడూ సరిగ్గా నిలబెట్టుకోలేకపోయాడు. ఐపీఎల్‌లో మ్యాక్సీ బాధితుల్లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది.. పంజాబ్ కింగ్స్, ఆర్సీబీ గురించే. ఈ రెండు జట్లు అతని విషయంలో మోసపోయినట్లు మరే టీమ్ కూడా మోసపోలేదు. ఆర్సీబీ అయినా.. ఓ మూడేళు చూసి అతన్ని వదిలించుకుంది. కానీ, పంజాబ్ మాత్రం మరోసారి అతన్ని నమ్మి మోసపోతుంది. తాగొచ్చి కొడుతున్నాడని భర్తకు విడాకులిచ్చి.. మళ్లీ కొన్నేళ్లకు కట్నం ఇచ్చి మరీ అతన్నే పెళ్లి చేసుకున్నట్లు.. వద్దని వదిలేసుకున్న మ్యాక్స్‌వెల్‌ను పంజాబ్ కింగ్స్ 2025 సీజన్ కోసం జరిగిన మెగా వేలంలో 4.2 కోట్లు పెట్టి మరీ కొనుక్కుంది. దాని ఫలితం ఏంటంటే.. ఈ సీజన్‌లో అతను ఆడిన 6 మ్యాచ్‌ల్లో చేసిన పరుగులు కేవలం 41 మాత్రమే. ఈ భీకర బ్యాటింగ్ చూసిన తర్వాత.. నువ్వు ప్లేయింగ్ ఎలెవన్‌లో వద్దులే బాబు.. కాస్త పక్కన కూర్చో అంటూ.. ఆర్సీబీతో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో మ్యాక్స్‌వెల్‌ను పంజాబ్ పక్కనపెట్టింది. నిజం చెప్పాలంటే చాలా త్వరగానే వాళ్లు కళ్లు తెరిచారు. లేదంటే.. మ్యాక్సీని టీమ్‌లో కొనసాగించడం అంటూ.. కేవలం 10 మందితో బరిలోకి దిగినట్లే. అఫ్‌కోర్స్.. బౌలింగ్‌లో కాస్త కాంట్రిబ్యూట్ చేసినా.. ఇంప్యాక్ట్ ప్లేయర్ రూపంలో మ్యాక్సీపై పంజాబ్ పెద్దగా ఆధారపడాల్సిన అవసరం లేకుండా పోతుంది. వాళ్ల టీమ్‌లో జెన్యూన్ మ్యాచ్ విన్నర్ చాహల్ ఫామ్‌లోకి వచ్చేశాడు. మిగతా బౌలర్లు బాగా రాణిస్తున్నారు. అయినా బౌలింగ్ చూసి టీమ్‌లో పెట్టుకోవడానికి మ్యాక్స్‌వెల్ బౌలింగ్ ఆల్‌రౌండర్ కాదు.. క్వాలిటీ బ్యాటింగ్ చేస్తూ.. ఎప్పుడైనా అవసరం అనుకుంటే.. పార్ట్‌టైమ్ బౌలర్‌గా ఉపయోగపడాలి. అంతేకానీ.. బ్యాటింగ్ చేయను బౌలింగ్ చేస్తా టీమ్‌లో పెట్టుకోండి అంటూ కుదరదు. 2012లో మ్యాక్స్‌వెల్ ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఆ సీజన్‌లో అప్పటి ఢిల్లీ డేర్‌డెవిల్స్ తీసుకుంది. ఆ సీజన్‌లో 2 మ్యాచ్‌లు ఆడి కేవలం 6 పరుగులు చేశాడు. సరే.. కుర్రాడు, తొలి సీజన్, రెండే మ్యాచ్‌లు కదా ఆడించింది అనుకుంటే.. ఆ తర్వాత 2013లో ముంబై ఇండియన్స్ మ్యాక్స్‌వెల్‌ను 6.3 కోట్ల భారీ ధర పెట్టి తీసుకుంది. ఆ సీజన్‌లో 3 మ్యాచ్‌లు ఆడి 36 పరుగులు చేశాడు. ఆ తర్వాత 2014 సీజన్ కంటే ముందు మ్యాక్స్‌వెల్‌ను కింగ్స్ ఎలెవన్ పంజాబ్ సొంత చేసుకుంది. ఆ టీమ్ తరఫున 2014లో మ్యాక్స్‌వెల్ అద్భుతంగా ఆడాడు. 16 మ్యాచ్‌ల్లో 552 పరుగులు సాధించాడు. ఇదే మ్యాక్స్‌వెల్ 14 ఏళ్ల ఐపీఎల్ కెరీర్‌లో బెస్ట్ సీజన్. ఆ తర్వాత మళ్లీ ఎప్పుడో 2021లో ఆర్సీబీ తరఫున కాస్త బెటర్‌గా ఆడాడు. ఈ మధ్యలో అంటే 2015 నుంచి 2020 వరకు.. మ్యాక్స్‌వెల్ వరెస్ట్ బ్యాటింగ్ చేశాడు.

# యాడ్-ఆన్ క్రెడిట్ కార్డులతో ప్రయోజనమెంత?




యాడ్-ఆన్ క్రెడిట్ కార్డుల వల్ల ప్రయోజనాలతో పాటు నష్టాలూ ఉంటాయి. వాటిని ఎలా వాడుతున్నామనే దానిపై అది ఆధారపడి ఉంటుంది.ప్రైమరీ క్రెడిట్ కార్డు ప్రయోజనాలను కుటుంబంలోని ఇతర సభ్యులకూ అందించేందుకు ఇవి ఉపయోగకరంగా ఉంటాయి. క్రెడిట్ స్కోర్, క్రెడిట్ చరిత్రను మెరుగుపర్చుకోవచ్చు. కొత్తవారికి, పరిమిత యాక్సెస్ ఉన్న వాళ్లకు క్రెడిట్ ఉత్పత్తులను పరిచయం చేయడానికీ ఇవి ప్రయోజనకరంగా ఉంటాయి.అర్హత లేకపోయినా..ఇంట్లో జీవిత భాగస్వామి, పిల్లలు, తల్లిదండ్రులకు ఉండే అర్హతలు క్రెడిట్ కార్డు పొందడానికి సరిపోకపోవచ్చు. అలాంటప్పుడు ఈ యాడ్-ఆన్ కార్డులు ఉపయోగకరంగా ఉంటాయి. ఒక్కరికి క్రెడిట్ కార్డు ఉంటే.. దాని ఆధారంగా ఇతరులకూ కార్డులు జారీ చేస్తారు. ఇంట్లో నిత్యావసరాలు, అత్యవసర ఖర్చులకు వాటిని వాడుకోవచ్చు. అలాగే వారి క్రెడిట్ హిస్టరీని మెరుగుపర్చుకోవచ్చు.అధిక క్రెడిట్ లిమిట్..యాడ్-ఆన్ క్రెడిట్ కార్డులు తీసుకునేవారికి కొన్ని సంస్థలు అధిక ప్రయోజనాలను ఆఫర్ చేస్తుంటాయి. క్రెడిట్ పరిమితి పెంచటం, అధిక రివార్డు పాయింట్ల వంటి లాభాలు ఉంటాయి. అలాగే ప్రైమరీ కార్డుపై ఉండే ప్రయోజనాలన్నీ యాడ్ ఆన్‌లకూ వర్తింపజేస్తారు. ఫలితంగా వాటిని ఉపయోగించేవారూ క్యాష్‌బ్యాక్, రాయితీలు, రివార్డు పాయింట్ల వంటి ప్రయోజనాలను పొందొచ్చు.ప్రైమరీ కార్డుదారులకు.. యాడ్-ఆన్ కార్డులతో చేస్తున్న ఖర్చులను పర్యవేక్షించే వెసులుబాటు ఉంటుంది. ఫలితంగా ఇంట్లోవాళ్ల వ్యయాలపై పరిమితి విధించి కార్డు దుర్వినియోగాన్ని అరికట్టొచ్చు.ఈ కార్డుల బిల్లు చెల్లింపులకూ ప్రైమరీ కార్డుహోల్డరే బాధ్యుడు. యాడ్-ఆన్ కార్డు వాడుతున్నవారు వాటిని ఏమాత్రం దుర్వినియోగం చేసినా.. ఆ ప్రభావం ప్రైమరీ కార్డు ఉపయోగిస్తున్నవారిపై ఉంటుంది. వారి క్రెడిట్ స్కోర్, క్రెడిట్ చరిత్ర దెబ్బతింటుంది. బకాయిలు పేరుకుపోయినా.. ఎగవేతలు నమోదైనా.. అది ప్రైమరీ కార్డుదారుడి రుణ అర్హతలను దెబ్బతీస్తుంది.యాడ్-కార్డులపై విచ్చలవిడిగా ఖర్చు చేస్తే అది ప్రైమరీ కార్డుదారుడికి తలకు మించిన భారంగా మారే ప్రమాదం ఉంది. బిల్లు సకాలంలో చెల్లించలేకపోతే.. అధిక వడ్డీ భరించాల్సి వస్తుంది.వార్షిక రుసుములు..కొన్ని సంస్థలు యాడ్-ఆన్ కార్డులపై ప్రత్యేక రుసుములు విధిస్తుంటాయి. వార్షిక ఫీజుతో పాటు ఇతరత్రా రుసుములు ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కార్డుకు దరఖాస్తు చేసుకునే సమయంలోనే ఎలాంటి రుసుములు ఉంటాయో ముందే అడిగి తెలుసుకోవాలి. లేదంటే క్రెడిట్ కార్డుల నిర్వహణ భారంగా మారుతుంది.ఎలాంటి సమస్యలు రాకుండా.. యాడ్-ఆన్ కార్డుల ప్రయోజనాలను పూర్తిస్థాయిలో పొందాలంటే కార్డుదారుల మధ్య సమన్వయం ఉండాలి. ఖర్చులపై పరిమితి, పర్యవేక్షణ, సకాలంలో చెల్లింపుల వంటి చర్యలు తీసుకోవాలి.




## కరెంట్ ఖాతా లోటు 1 శాతమే!




ముంబయి: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మన దేశ కరెంట్ ఖాతా లోటు (సీఏడీ), అంచనాల కంటే తక్కువగా జీడీపీలో 1 శాతానికే పరిమితం కావొచ్చని అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ పేర్కొంది.మూలధన పెట్టుబడులు పటిష్ఠంగా ఉండటం, సరిపడా విదేశీ మారకపు నిల్వలు, తక్కువ విదేశీ రుణాలు కలిసి రానున్నాయని పేర్కొంది. ఈ సానుకూలతలన్నీ విదేశీ రుణాల సమతౌల్యానికి చేదోడుగా నిలుస్తాయని తెలిపింది. ఈ ఏడాది రేట్ల కోత ఉన్నందున, డాలరు బలహీన పడటమూ భారత ఆర్థిక వ్యవస్థకు కలిసి వస్తుందని తెలిపింది. ఈ అంశాలన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, 2023-24లో కరెంట్ ఖాతా లోటు (సీఏడీ) అంచనాలను జీడీపీలో 1 శాతానికి గోల్డ్‌మన్ శాక్స్ సవరించింది. జీడీపీలో 1.3 శాతంగా కరెంటు ఖాతా లోటు ఉండొచ్చని సంస్థ గతంలో అంచనా వేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి కూడా కరెంటు ఖాతా లోటు అంచనాలను 1.9 శాతం నుంచి 1.3 శాతానికి సంస్థ తగ్గించింది. 2024లో చమురు ధర బ్యారెల్‌కు 81 డాలర్ల వద్దే ఉంటుందన్న అంచనాలూ ఇందుకు దోహదం చేశాయి. అంతక్రితం చమురు ధర అంచనా 90 డాలర్లుగా ఉంది.అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన కఠిన విధానాన్ని సడలిస్తుండడంతో భారత్‌లోకి మూలధన నిధుల ప్రవాహం జరగనుందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేస్తోంది.2024 జూన్ నుంచి జేపీ మోర్గాన్స్ గ్లోబల్ గవర్నమెంట్ బాండ్ సూచీలో భారత బాండ్లను జత చేస్తుండడంతో, విదేశాల నుంచి రుణాలు అధికంగా రావొచ్చు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్‌డీఐ) నుంచి కూడా భారత్ ప్రయోజనం పొందొచ్చని పేర్కొంది.2023 జనవరి-నవంబరులో చమురు దిగుమతుల బిల్లు 164 బి. డాలర్లుగా నమోదైంది. 2022 ఇదే సమయంలో ఈ మొత్తం 189 బి. డాలర్లు. చమురు ధరలు 18% దిగిరావడం ఇందుకు ఉపకరించింది.సేవల వాణిజ్యం కూడా మిగులు దిశగా నమోదు కావడం కలిసొచ్చింది. అమెరికా వృద్ధిపై బలమైన అంచనాలు ఉండడంతో, సేవల ఎగుమతులు కూడా రాణిస్తాయన్న అంచనాలున్నాయి. పసిడి దిగుమతులు పెరిగినా.. చమురు దిగుమతి బిల్లు భారం తగ్గడం, సేవల ఎగుమతులు రాణిస్తున్నందున పెద్దగా ఇబ్బంది ఎదురుకాబోదు.రూపాయి.. 81కి చేరుతుందా? 'రూపాయి మారకపు విలువ తక్కువ ఊగిసలాటనే ప్రదర్శించొచ్చు. ఇతర వర్ధమాన ఆసియా దేశాల కరెన్సీలతో పోలిస్తే కాస్త వెనకబడొచ్చు. విదేశీ నిల్వలను పెంచుకోవడానికి ఆర్‌బీఐ ప్రతీ అవకాశాన్నీ వినియోగించుకోవచ్చు. వచ్చే 3-6 నెలల్లో డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 83-82 మధ్య కదలాడొచ్చు. ఆ తర్వాత వచ్చే 12 నెలల్లో 81కి చేరొచ్చ'ని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది.

## 6% కంటే తక్కువ ఎన్‌పీఏలు ఉన్న బ్యాంకులే డివిడెండ్ ప్రకటించాలి




ముంబయి: నికర నిరర్థక ఆస్తుల (ఎన్‌పీఏ) నిష్పత్తి 6% కంటే తక్కువ ఉన్న బ్యాంకులను మాత్రమే డివిడెండ్ ప్రకటించేందుకు అనుమతించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మంగళవారం ప్రతిపాదించింది.2005లో సవరించిన నిబంధనల ప్రకారం.. 7% కంటే తక్కువ నికర ఎన్‌పీఏలు ఉన్న బ్యాంకులు డివిడెండ్ ప్రకటించొచ్చు. 'డివిడెండ్ ప్రకటించే ఆర్థిక సంవత్సరంలో నికర ఎన్‌పీఏలు 6% కంటే తక్కువ ఉండాలని' ఆర్‌బీఐ తాజా ముసాయిదా మార్గదర్శకాల్లో పేర్కొంది. బాసెల్ 3 ప్రమాణాల అమలు, సత్వర దిద్దుబాటు చర్యల (పీసీఏ) సవరణ సందర్భంగా మార్గదర్శకాలను సమీక్షించామని ఆర్‌బీఐ తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయి. డివిడెండ్ చెల్లింపులు చేసేందుకు ఎన్‌పీఏల వర్గీకరణ, మొండి బకాయిలపై కేటాయింపుల వంటి అంశాలను బ్యాంకు బోర్డులు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.డివిడెండ్ ప్రకటించాలంటే ఒక వాణిజ్య బ్యాంక్ కనీసం 11.5% మూలధన లభ్యత కలిగి ఉండాలి. స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లు 11.5%, పేమెంట్ బ్యాంకులు 15%, స్థానిక బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 9% చొప్పున ఉంచుకోవాలి. ఈ ముసాయిదాపై ప్రజలు తమ అభిప్రాయాలను జనవరి 31లోగా తెలపవచ్చని ఆర్‌బీఐ తెలిపింది.

# ఆరోగ్యం- మహాభాగ్యం



## మొక్క జొన్న పీచుతో టీ

మొక్కజొన్న అంటే అందరికీ ఇష్టమే.ఈ కాలంలో విరివిగా దొరికే ఇవి రుచితోనే కాదు ఆరోగ్యంలోనూ ఎంతో ఉపయోగపడతాయి. మనకు తెలియని విషయం వాటిని ఒలిచిన తర్వాత వచ్చే పీచులో కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయట.మొక్కజొన్న పీచులో క్యాల్షియం, విటమిన్ బీ2, సీ, కేలు అధికంగా ఉంటాయి. ఈ పీచుతో టీ కాచుకుని కూడా తాగొచ్చు.కిడ్నీలను డిటాక్స్ చేసుంది.. మొక్కజొన్న పీచు మూత్రపిండాలకు దివ్యౌషధంలా పని చేస్తుంది. ఇది కిడ్నీలో ఉండే ప్రమాదకరమైన టాక్సిన్లు తొలగించి, రాళ్లు తొలగించడానికి ఉపయోగపడతాయి. మొక్కజొన్న పీచుతో తయారు చేసిన టీ తాగితే మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా నియంత్రించవచ్చు.యూరిన్ ఇన్‌ఫెక్షన్.. దీనిలో యాంటీఇన్‌ఫ్లెమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది మూత్రనాళంలో మంటను తగ్గిస్తుంది. అలాగే మూత్రంలో బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపి ప్రోస్టేట్ గ్రంధిని ఆరోగ్యంగా ఉంచుతుంది.షుగర్... మొక్కజొన్న పీచులో ఫైబర్, విటమిన్లు, మినరల్సు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల రక్తంలోని చక్కెర స్థాయిని పెరగనివ్వవు. అంతే కాదు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచే ఇన్సులిన్ హార్మోన్‌ను నియంత్రించే గుణాలు దీనిలో మెండుగా ఉన్నాయి. మధుమేహం ఉన్నవారు రోజూ ఈ పీచుతో టీ కాచుకుని తాగితే చెక్కర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.బరువుకు... దీనిలో ఉండే పీచు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీవక్రియను పెంచుతుంది. శరీరంలో ఉండే చెడుకొవ్వులను బయటకు పంపంచి బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. అదనపు కొవ్వును కరిగిస్తుంది కూడా..



## ఈ ఆహారంతో వృద్ధాప్య ఛాయలు దూరం..

ముఖంపై ముడతలతో త్వరగా కొందరిలో వృద్ధాప్యఛాయలు కనిపిస్తాయి. కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకుంటే ఈ ప్రమాదానికి దూరంగా ఉండొచ్చంటున్నారు నిపుణులు.క్యాబేజీ.. ఏ,సీ,డీ విటమిన్లతోపాటు ఇండోల్-3-కార్బినోల్, యాంటీ ఆక్సిడెంట్స్ ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి యాంటీ ఏజింగ్ సమస్యను దరి చేరనివ్వవు. క్యాబేజీలోని బీటా కెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా మెరిపిస్తుంది.ద్రాక్ష.. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ద్రాక్షను రోజూ తీసుకోండి. ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మకణాలను నిత్యం ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. మెరుగైన రక్తప్రసరణకు తోడ్పడి చర్మానికి సాగే గుణాన్నిస్తాయి.టొమాటో.. సి విటమిన్, లైకోపిన్ సహా యాంటీఆక్సిడెంట్స్ ఇందులో నిండుగా ఉంటాయి. ఇవి ము ఖంపై ముడతలు, గీతలను త్వరగా రానివ్వవు. ముఖచర్మాన్ని పొడారనివ్వకుండా ఆరోగ్యంగా, తేమగా ఉంచుతాయి. యాంటీ ఏజింగ్‌కు టొమాటో ఔషధంలా పనిచేస్తుంది.బ్లూబెర్రీ.. యాంటీ ఆక్సిడెంట్స్, సి, ఈ విటమిన్లు మెండుగా ఉండే ఈ పండ్లు ముఖచర్మానికి మృదుత్వాన్ని అందిస్తాయి. వాతావరణ కాలుష్యం, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని సంరక్షించడమే కాకుండా, హైపర్ పిగ్మెంటేషన్ సమస్యను దరిచేరనివ్వవు. సాల్సిలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉండి, చర్మంలోని మృతకణాలను బయటకు పంపుతుంది. ఈ పండ్లలోని సి విటమిన్, యాంతోసయానిన్ శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడి చర్మానికి సాగే గుణాన్ని అందిస్తుంది. వీటిలోనూ.. చేపలు, గుడ్లు, వెల్లుల్లి, సిట్రస్ ఫలాలను రోజూ ఆహారంలో తీసుకుంటే వీటిలో పుష్కలంగా ఉండే కొల్లాజెన్ గుణాన్నిస్తుంది. ఆకుకూరల్లో నీటిశాతం ఎక్కువగా ఉండటంతో ఇవి చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. తాజాగా మెరిసేలా చేసి ముందస్తు వృద్ధాప్యఛాయలను నిరోధిస్తాయి.

## మరకలు పోగొట్టే పంచదార



ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారంటే మెచ్చనిది ఎవరు? కానీ, దీన్ని ఆహారంలో ఎంత తక్కువ వాడితే అంత మంచిదంటారు వైద్యులు.మరి దీన్ని కొంచెం వినియోగిస్తే చాలు...మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయని మీకు తెలుసా? అవేంటంటే... పూలవాజుల్లో నీళ్లు మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి. బేక్ చేసిన బిస్కెట్లూ, పఫ్‌లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నమూటలో పంచదారని వేసి పెట్టండి. పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి. గడ్డిజాతి మొక్కల్ని(పోర్చ్యులాకా, లెమన్‌గ్రాస్, వీట్‌గ్రాస్)వంటివి పెంచేటప్పుడు మొదట్లో కొద్దిగా పంచదారని వేయండి. చక్కగా ఏపుగా ఎదుగుతాయి. దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పంచదారని కలిపి ఆ నీళ్లని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి సబ్బుతో ఉతికేస్తే మరక మాయమవుతుంది. చేతికంటిన మొండి గ్రీజు మరకలు పోవాలంటే... కొద్దిగా పంచదార చల్లుకుని తర్వాత సబ్బుతో కడిగేసుకుంటే సరి. సులువుగా వదులుతుంది.





# రానా సారీకి సోనమ్ పాప కన్విన్స్ అవ్వలేదా?

టాలీవుడ్ నటుడు రానా చేసిన హీరోయిన్ సోనమ్? కపూర్?కు క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే. తాను చేసిన వ్యాఖ్యలు తప్పుగా అర్థం చేసుకోవడం వల్లే సోషల్?మీడియాలో సోనమ్?పై విపరీతమైన నెగటివిటీ పెరిగిందని, అందుకు తాను చించిస్తున్నట్లు చెప్పి సారీ చెబుతూ ఓ సుదీర్ఘ పోస్ట్? చేశారు. అది నెట్టింట్లో మస్త్ వైరల్ అయింది. కానీ ఇప్పుడా క్షమాపణలకు సోనమ్? కపూర్ కన్విన్స్? అయినట్లు కనిపించట్లేదు. ఆమె తిరిగి నటుడు రానాకు ఓ స్మాల్? కౌంటర్ వేసినట్లు అర్థమవుతోందని నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు. అందుకు కారణం సోనమ్? పెట్టిన ఓ పోస్టే ఇందుకు కారణం. రానా క్షమాపణలు చెప్పిన వెంటనే ఆమె ఇన్?స్టా స్టోరీస్? ఓ పోస్ట్ కనిపించింది. అందులో ఓ కొటేషన్ ఉంది. బెదురులంక ట్రైలర్.. కార్తీకేయ హిట్టు కొట్టేనా? యూఎస్ ప్రథమ మహిళ ఎలియనోర్ రూజ్‌వెల్ట్ రాసిన కోటేషన్?ను ఆమె పోస్ట్ చేసింది. 'నేను కొంతమంది వ్యక్తుల గురించి తెలుసుకోవాలనుకుంటున్నాను. ముఖ్యంగా ఇతర వ్యక్తుల గరించే మాట్లాడే వారి గురించి. సంకుచితమైన మైండ్‌సెట్ ఉన్నవారు వ్యక్తుల గురించి చర్చిస్తారు. యావరేజ్ మైండ్ సెట్ ఉన్నవాళ్లు సంఘటనలపై మాట్లాడతారు. గొప్ప మేధావులు (గ్రేట్ మైండ్స్? గొప్ప మేధావులు) ఉన్నవారు ఐడీయాస్?

గురించి చర్చిస్తారు' అంటూ ఆ కోటేషన్‌లో కనపడింది. ట్రోలర్లనే చెడుగుడు ఆడేసిన శిల్పాశెట్టి! అయితే ఈ కోటేషన్? సోనమ్? కపూర్? టాలీవుడ్ హీరో రానాను ఉద్దేశించే పెట్టింటదే మాటలు వినిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా రానా క్షమాపణలు చెబుతూ ట్వీట్ చేసిన వెంటనే ఈ పోస్ట్ కనపడటంతో ఈ పోస్ట్? వైరల్‌గా మారింది. అందుకే అందరూ రానాను ఉద్దేసించే సోనమ్? ఈ పోస్ట్? చేసిందని అంతా అనుకుంటున్నారు. కాగా, రానా.. అంతకుముందు ఓ ఈవెంట్?లో మాట్లాడుతూ మలయాళ హీరో దుల్కర్ సల్మాన్?ను పొగిడారు. అదే సమయంలో దుల్కర్ నటించే ఓ హిందీ సినిమాలో హీరోయిన్?కు అస్సలు క్రమశిక్షణ లేదంటూ పరోక్షంగా కామెంట్స్? చేశారు. ఇవి వైరల్?గా మారాయి. ఆ హీరోయిన్ సోనమ్? అంటూ నెట్టింట్లో ట్రోలింగ్ మొదలైంది. ఆ తర్వాత ఇది చూసి రానా సోనమ్?కు సారీ చెప్పారు. అనంతరం సోనమ్? తాజా పోస్ట్ చేశారు.



# ట్రోలర్లనే చెడుగుడు ఆడేసిన శిల్పాశెట్టి!

ఇన్ స్టా క్వీన్..బాలీవుడ్ నటి శిల్పా శెట్టి పై ట్రోలింగ్ కొత్తేం కాదు. ఏదో విషయంలో అమ్మడు ట్రోలింగ్ బారిన పడుతుంటుంది. అప్పుడప్పుడు వాటికి ధీటుగానూ బధులిస్తుంది. తన తప్పు లేనప్పుడు మాత్రం ఊరికునే టైప్ కాదు. చెడుగుడు అడేస్తుంది. అందులోనూ ఆధారాలుంటే అస్సలాగదు. తాజాగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శిల్పాశెట్టి ఇంటిపరిసరాల్లోనే జాతీయ జెండా ఎగరవేసిన వీడియో షేర్ చేసిన సంగతి తెలిసిందే. %శూశ్రీంశీ =ము౧% – రానా సారీకి సోనమ్ పాప కన్విన్స్ అవ్వలేదా? అందులో శిల్పా శెట్టి చెప్పులు వేసుకుని జెండా ఎగరేసింది. దీంతో ట్రోలర్లు ఎటాకింగ్ షురు చేసారు. చెప్పులేసుకుని జాతీయ జెండాని ఎగరేస్తావా? అంటూ ట్రోలింగ్ మొదలు పెట్టారు. దీంతో శిల్పా శెట్టికి చిర్రెత్తుకొచ్చింది. రూల్స్ గురించి నాకే చెబుతారా? అంటూ ఎటికింగ్ మొదలు పెట్టింది. త్రివర్ణ పతాకాన్ని ఎగరేసే సమయంలో పాటించాల్సిన నిబంధనల (ఫ్లాగ్ కోడ్) గురించి నాకు పూర్తి అవగాహన ఉంది. చెప్పులేసుకోకూడదన్న నియమం ఫ్లాగ్ కోడ్‌లో ఎక్కడా లేదు. మీరు ఏమైనా కొత్తగా రూల్స్ ఏమైనా పెడితే చెప్పండి. లేక ప్రభుత్వాలు ఏవైనా కొత్త నిబంధలను తీసుకొస్తే చెప్పండి అంటూ ఆదేసుకుంది. దీంతో ఈసారి ట్రోలర్లు అడ్డంగా బుక్ అయ్యారు. సగం నాలెడ్జ్ తో తెలిసి తెలియని కామెంట్లు..పోస్టు పెడితే ఎలా ఉంటుందో మరోసారి శిల్పాశెట్టి అలాంటి వారందరికి రుచి చూపించింది. బెదురులంక ట్రైలర్.. కార్తీకేయ హిట్టు కొట్టేనా? తన వాదనకు బలం చేకూర్చేలా గూగుల్‌లో ఓ ఆర్టికల్‌ను వెతికి మరీ షేర్ చేసింది. ట్రోలర్లు తమ అవగాహనా రాహిత్యాన్ని ప్రదర్శించడం.. ప్రతికూల వాతావరణాన్ని సృష్టించడాన్ని తాను అస్సలు సహించనని చివాట్లు పెట్టింది. వాస్తవాలు తెలుసుకోవాలంటూ వారిని మందలించింది. దీంతో ట్రోలర్ రాజాలంతా సైలెంట్ అవ్వాల్సి వచ్చింది. ఈసారి ట్రోలర్లు ..శిల్పా శెట్టికి అడ్డంగా దొరికినట్లు అయింది. శిల్పా శెట్టి మద్దతుదారులంతా ఆమెకు సానుకూలంగా పోస్ట్ లు పెడుతున్నారు.

# ఓజీ బ్యూటీ నెవ్వర్ బిఫోర్ షో



నాని హీరోగా నటించిన 'నాని గ్యాంగ్ లీడర్' సినిమాలో హీరోయిన్‌గా నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ ప్రియాంక అరుల్ మోహన్. తక్కువ సమయంలోనే ఈ అమ్మడికి మంచి గుర్తింపు దక్కింది. మొదటి సినిమాలో సీరియస్ పాత్ర అయినప్పటికీ నటించి మెప్పించింది. పెద్దగా స్కిన్ షో చేయకుండానే అందరికీ గుర్తుండి పోయే విధంగా నటించి మెప్పించింది. నాని గ్యాంగ్ లీడర్‌తో వచ్చిన గుర్తింపు, స్టార్‌డంతో తెలుగులో చాలా సినిమాల్లో నటించే అవకాశాలు వచ్చాయి. కానీ ఈ అమ్మడు చాలా తక్కువ సినిమాలకు కమిట్ అయింది. కథ నచ్చితేనే, పాత్ర బాగుంటేనే సినిమాను చేసేందుకు ఓకే చెప్పడం ద్వారా మరింత పాపులారిటీని సొంతం చేసుకుంది. శర్వానంద్‌తో ఈమె చేసిన శ్రీకారం సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచింది. కానీ ఆ తర్వాత చేసిన సరిపోదా శనివారం సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఓజీ సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఓజీ సినిమా కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. పవన్ తో నటించిన ఆ సినిమా కోసం ప్రియాంక అరుల్ మోహన్ ఆసక్తిగా ఎదురు చూస్తుంది. ఆ సినిమా విడుదల తర్వాత కచ్చితంగా టాలీవుడ్‌లో వరుసగా ఆఫర్లు దక్కించుకుంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 6.1 మిలియన్‌ల ఫాలోవర్స్ కలిగి ఉన్న ప్రియాంక అరుల్ మోహన్ రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.ప్రియాంక అరుల్ మోహన్ ఫోటోలు చాలా సింపుల్‌గా స్కిన్ షో లేకుండా, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో ఉంటాయి. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లు ఉన్నాయి. పొట్టి నిక్కర్‌ను ధరించి ఉన్న ప్రియాంక అరుల్ మోహన్ ఫోటోలు చూసి చాలా మంది షాక్ అవుతున్నారు. ప్రియాంక నుంచి ఇలాంటి ఫోటోలు ఎప్పుడూ చూడలేదు. ఇంత అందంగా ఉండే ప్రియాంక ఎందుకు రెగ్యులర్‌గా రొటీన్ ఔట్ ఫిట్‌లో కనిపిస్తూ ఉంటుందని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. ఇకపై అయినా ఇలాంటి గ్లామర్ ఔట్ ఫిట్‌లో కనిపించాలని అభిమానులు, నెటిజన్స్ ఫోటోలకు కామెంట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. 1994లో జన్మించిన ప్రియాంక అరుల్ మోహన్ కన్నడ చిత్రం ఓంధ్ కథే హెల్లాతో 2019లో నటన రంగంలో అడుగు పెట్టింది. తమిళంలో ఈమె నటించిన డాక్టర్, డాన్ మంచి విజయాలను సొంతం చేసుకున్నాయి. బెంగళూరులోని పిఇఎస్ యూనివర్శిటీలో బయోలాజికల్ ఇంజనీరింగ్ చదవివింది. చదువు పూర్తి కాకముందే ఇండస్ట్రీ నుంచి పిలుపు రావడంతో హీరోయిన్‌గా నటించేందుకు ఓకే చెప్పింది. రాబోయే రోజుల్లో సౌత్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా ఈ అమ్మడు పేరు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. తెలుగు స్టార్ హీరోల్లో మరింత మంది ఈమెతో వర్క్ చేసేందుకు ఆసక్తిగా ఉన్నారు. త్వరలోనే ఈమె ఒక పెద్ద తెలుగు సినిమాకు సైన్ చేసే అవకాశాలు ఉన్నాయట. అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆ సినిమా ఏంటి అనేది క్లారిటీ వచ్చే అకవాశం లేదు. ప్రియాంక ఇలాంటి అందమైన ఫోటోలను షేర్ చేస్తే బాలీవుడ్ నుంచి కూడా పిలుపు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# ఆ బాధను అబ్బాయిలు నిమిషం కూడా భరించలేరు

మహిళలకు పీరియడ్స్ టైమ్ లో ఎంత ఇబ్బందిగా ఉంటుందో చెప్పడం కూడా కష్టం. ఆ టైమ్ లో వచ్చే నొప్పులు, శారీరకంగా వచ్చే మార్పులతో పాటూ మూడ్ స్వింగ్స్ కూడా ఉంటాయి. కొంతమంది మగాళ్లు ఆ నొప్పిని కనీసం అర్థం చేసుకోకుండా మాట్లాడుతుంటారు. అలా మాట్లాడే వారిపై బాలీవుడ్ హాట్ బ్యూటీ జాన్వీ కపూర్ అసహనం వ్యక్తం చేసింది.పీరియడ్స్ టైమ్ లో వచ్చే నొప్పిని చులకనగా చూస్తే అది మరింత బాధను కలిగిస్తుందని, తనక్కూడా అందరిలానే మూడ్ స్వింగ్స్ ఉంటాయని తెలిపింది జాన్వీ. ఆ మూడ్ స్వింగ్స్ వల్ల తన మాట తీరులో కూడా తేడా వస్తుందని, తన ప్రవర్తనను బట్టి తాను పీరియడ్స్ లో ఉన్న విషయం అందరికీ అర్థమవుతుందని చెప్పింది జాన్వీ కపూర్.తాను చిరాకుగా మాట్లాడిన ప్రతీసారీ నీకు ఇది ఆ టైమా అని అడుగుతుంటారని, ఆ అడిగే విధానమే కొన్ని సార్లు బాధిస్తోందని జాన్వీ పేర్కొంది. కొంతమంది ఈ పీరియడ్స్ పెయిన్ ను సరిగా అర్థం చేసుకోకుండా ఇది చాలా నార్మల్ విషయమని సెటైరికల్ గా మాట్లాడతారని, అర్థం చేసుకున్న వాళ్లు మాత్రమే మనల్ని ప్రశాంతంగా ఉంచుతూ, రెస్ట్ తీసుకోమని సలహాలిస్తుంటారని జాన్వీ తెలిపింది.నెలసరి సమయంలో వచ్చే ఆ నొప్పి అనుభవించే వారికి మాత్రమే తెలుస్తుందని, ఆ టైమ్ లో ఆడవాళ్లు పడే బాధను, మెంటల్ స్టేటస్ ను అబ్బాయిలు నిమిషం కూడా భరించలేని, ఒక వేళ అబ్బాయిలకు పీరియడ్స్ వస్తే ఆ నొప్పికి అణు యుద్ధాలే జరిగేవేమో అని జాన్వీ కపూర్ చెప్పింది. జాన్వీ ఈ విషయం గురించి మాట్లాడటాన్ని అందరూ అభినందిస్తూ ప్రశంసిస్తున్నారు. ఇక కెరీర్ విషయానికొస్తే బాలీవుడ్ లో పలు సినిమాలు చేసినప్పటికీ సరైన సక్సెస్ అందుకోలేకపోయిన జాన్వీ కపూర్, గతేడాది ఎన్టీఆర్ తో కలిసి టాలీవుడ్ లో చేసిన దేవర మంచి సక్సెస్ అయిన విషయం తెలిసిందే. టాలీవుడ్ లో జాన్వీ చేసిన మొదటి సినిమానే మంచి హిట్ అయింది. దీంతో రెండో సినిమాగా రామ్ చరణ్ సరసన నటించే అవకాశమొచ్చింది. ప్రస్తుతం జాన్వీ చరణ్ తో కలిసి పెద్ది సినిమాలో నటిస్తోంది. నెక్ట్స్ ఇయర్ మార్చిలో ఈ సినిమా రిలీజ్ కానుంది.




Prajajwala Telugu Daily : Printer, Publisher and Owned by APPIKONDA BHAVANI ,[LATE] A.BHASKAR RAO, Head Office: Vizag, T.S.Branch Office Address: plot no: 204, Road No:7 venus Rocks Heights, Devendra Nagar-Gajularamaram Quthbullapur, Hyderabad- 500055: prajajwalatelangana@gmail.com cell. no. 9700070315, RNI No. APTEL 2010/33400.